Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 72 Issue No : 72 | బుధవారం Wednesday | ఫిబ్రవరి 11, 2026 11 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఈశ్వరా..పరమేశ్వరా..

# ఏమిటయ్యా ఇది

### దర్శనం కోసం వస్తే దెబ్బలు తినాలా..!

- తప్పు భక్తులదా..భగవంతునిదా
- ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేయలేరా
- శివపూజ కోసం వస్తే చీవాట్లు తినాల
- ఇదేనా హైన్దవ ధర్మం..సనాతన ధర్మం
- భక్తుల తొందరపాటు ఉండచ్చు
- అధికారులు చేతకాని వారు కాదు గా..
- సమయ పాలన పాటించలేని పాలకులెందుకు
- పనికిమాలిన ధర్మం కోసం పనులు చేస్తారా
- పరమ శివుని సన్నిధిలో ఇన్ని పాట్లు పడలా
- దర్శనం కోసం రావడం తప్పా
- మొదటి రోజే ఇలా అయితే ఇక చివరి రోజు వరకు ఎలా
- అధికారుల అసమర్ధత..భక్తుల పాలిట శాపం
- శ్రీశైలంలో శివ భక్తులకు తప్పని ఇక్కట్లు
- ఓపిక పట్టలేని భక్తులు.. సంయమనం కోల్పోయిన పోలీసులు









(రామమోహన్ రెడ్డి)

శివుని ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదని చెబుతారు పెద్దలు .కానీ ఆయన సన్నిధిలోనే లాఠీ దెబ్బలు తినాల్సి రావడం పరమ శివుని భక్తులు చేసుకున్న పాపమా లేక ఇంకేదయిన ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన అధికారులే వారి స్వప్రయోజనాలు చూసుకుని స్వామి వారి వైభవాన్ని కూడా మంట కలిపే ప్రయత్నం చేస్తుండం సనాతనీయులు చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పక తప్పడం లేదు.సూదర ప్రాంతం నుంచి ఎంతో వ్యయ ప్రయాసాలతో వచ్చిన భక్తులు కొంత ఓపిక పట్టక పోవచ్చు కానీ భక్తుల కు రక్షణ గా ఉండాల్సిన రక్షక భటులే వారి పాలిట శిక్షకులు గా తయారు అయితే ఇక వారిని ఏమని ప్రశ్నించాలి.ఇక ఆలయాల పరిరక్షణ కోసమే ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆదర్మంగా అన్యాయం గా ఉన్నారన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు భక్త జనులు.

అసలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అనేది హిందూ దేవాలయాలు, మతపరమైన, ధార్మిక సంస్థల నిర్వహణ, వాటి ఆస్తుల పరిరక్షణ, మరియు సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన శాఖ, దీని ముఖ్య ఉద్దేశ్యం ఆలయాల ఆదాయాన్ని సక్రమంగా వినియోగించడం, అర్చకుల సంక్షేమం, మరియు ధూపదీప నైవేద్యాలు

2 లో



## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం సమర్పించిన

# ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు మంగళవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. తొలుత సభ మధ్యాహ్నం 2.00గంటల వరకు వాయిదా పడింది. సభ ప్రారంభమైన అనంతరం లోక్‌సభలో కాంగ్రెస్ చీఫ్ విప్ కోడికున్నిల్ సురేష్, పార్టీ విప్ మహ్మద్ జావేద్ అహ్మద్ అవిశ్వాస తీర్మానాన్ని సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్‌సింగ్‌కి అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సి) ప్రకారం.. లోక్‌సభ సభ్యుడు స్పీకర్ తొలగింపు నోటీసును సెక్రటరీ జనరల్‌కు సుమారు 14రోజుల నోటీసుతో లిఖితపూర్వకంగా అందించవచ్చు. తీర్మానాన్ని సమర్పించిన అనంతరం కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోరు మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్ఒపి) రాహుల్‌గాంధీని అనేక సందర్భాల్లో మాట్లాడేందుకు అనుమతించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. అనేక ప్రతిపక్ష పార్టీలు ఈ ఆందోళనకు మద్దతు తెలిపాయని అన్నారు.

- మిగతా 2లో..

## పోలవరం ప్రాజెక్టుపై ఉన్న

# స్టాప్ వర్క్ ఆర్డర్

- శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి
- సాగునీటి ప్రాజెక్టులు, అంతర్ రాష్ట్ర వివాదాలపై చర్చ
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ : ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, ఆర్థిక సాయం, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని సీఎం వివరించారు.

2 పేజీలో..





## అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు

# పంపండి

- శాసన సభ స్పీకర్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సకాలంలో సమాధానాలు పంపాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆదేశించారు.నేటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా తొలిరోజు అనగా బుధవారం ఉదయం 10 గం.లకు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్

- మిగతా 2లో..

## పెద్ద జీయర్ స్వామిపైనా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని

# ప్రయోగించారు

### వైయస్ జగన్‌ని హిందూ ద్వేషిగా చిత్రీకరించే పన్నాగం

- రాజకీయంగా ఆయన్ను లేకుండా చేయడానికే ఈ కుట్రలు
- పెద్ద జీయర్ స్వామికి కూటమి ప్రభుత్వంలో గౌరవం దక్కడం లేదు
- చంద్రబాబు క్షుద్ర రాజకీయాలకు స్వామీజీలను సమిధలవుతున్నారు
- మఠాధిపతులను భయపెట్టి, ప్రలోభపెట్టి ధర్నాలు చేయిస్తున్నాడు
- దేవుడిని రాజకీయల్లోకి లాగి ప్రయోజనం పొందాలని చూడటం తప్పు
- వైయస్సార్సీపీని లేకుండా చేయాలన్న కుట్రలను సహించేది లేదు
- భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి:

పెద్ద జీయర్ స్వామి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం వేధింపులకు బలైపోయాడని.. టీటీడీ చైర్మన్, ఈవో, మరో అధికారి కలిసి మూడు గంటల పాటు ఆయన్ను ఒత్తిడికి గురి చేసి లేఖ రాయించారని టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఆలయ ఈవోలు ఆరోపణలు చేసినప్పుడు స్పందించని పెద్ద జీయర్ స్వామి.. సీబీఐ సిట్ చార్జిషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారించిన తర్వాత లేఖ రాయడం ఏంటని ప్రశ్నించారు.

2 పేజీలో..





## భారత్ - అమెరికా ఒప్పందంపై

# విమర్శించిన ఖర్గే

న్యూఢిల్లీ : భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్- అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది.

- మిగతా 2లో..

# నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు.

2 లో



## విశాఖ వాసులకు

# గుడ్ న్యూస్..

### మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
- పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం.

2 పేజీలో..



## క్యూబాకు విమాన సర్వీసులు

# కొనసాగుతాయి

### మెక్సికన్ ఎయిర్‌లైన్స్

మెక్సికో : క్యూబాకు షెడ్యూల్ ప్రకారం విమాన సర్వీసులు కొనసాగుతాయని మెక్సికన్ ఎయిర్‌లైన్స్ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిపివేయలేదని మెక్సికోలో క్యూబా రాయబారి యుజెనియో మార్టినెజ్ ఎన్రిక్విజ్ పేర్కొన్నారు. "మెక్సికో నుండి క్యూబాకు విమాన సర్వీసులు నిలిపివేయలేదు.



క్యూబాకు అనుసంధానంగా ఉన్న అన్ని విమానయాన సంస్థలు తమ విమానాలను షెడ్యూల్ ప్రకారం కొనసాగిస్తాయని ధృవీకరిస్తున్నాము" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. క్యూబా ప్రభుత్వం

2 పేజీలో..

# సంపాదకీయం

## ఎన్నికలంటే...డబ్బున్నోళ్ల దందా !



ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పాట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లెట్ పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు.

పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం.

కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మాఃః-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబయ్యింతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

## ఈశ్వరా..పరమేశ్వరా...ఏమిటయ్యా ఇది



సక్రమంగా జరిగేలా చూడటం., ఇది ప్రభుత్వానికి మతపరమైన విషయాలపై సలహా ఇస్తుంది మరియు ఆలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది.

మరి ఇక్కడ ఎందుకిలా జరిగింది అంటే అందుకు అనేక రకాల కారణాలు చెప్పి తప్పించు కోవడం దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులకు వెన్నతో పెట్టిన విద్యే అని చెప్పడంలో ఏలాంటి సందేహపడాల్సిన అవసరం లేదు.ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మహాశివరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ముందునుంచే పటిష్ఠ చర్యలు తీసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి, హోంమంత్రి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించడం జరిగింది.అలా నిర్వహించిన సమావేశంలో ఆలయ ప్రాశస్త్యం ఆధారంగా భక్తుల తాకిడి ఏలా ఉంటుంది.. ఎంత మంది భక్తులు వస్తే ఏవిధమైన చర్యలు చేపట్టాలన్న ప్రణాళికల రూపకల్పన చేసుకోవడం పరిపాటి.అధికారుల అంచనా కు మించి వచ్చిన దర్శన సమయంలో స్వల్ప మార్పులు ఉంటాయే తప్ప నేడు శ్రీశైలం లో చోటుచేసుకున్నంత బాధాకర పరిస్థితులు ఎక్కడ ఉండక పోవచ్చన్నది కొంత వాస్తవం లేకపోలేదు. శ్రీశైలం మహాపుణ్య క్షేత్రం.శ్రీశైలం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి మరియు 52 శక్తి పీఠాలలో ఒకటి (భ్రమరాంబా దేవి). 2వ శతాబ్దం నుంచే శాతవాహనుల కాలంలో ఉనికిలో ఉన్న ఈ క్షేత్రాన్ని కాకతీయులు, రెడ్డి రాజులు, విజయనగర రాజులు అభివృద్ధి చేశారు. శివుడు మల్లికార్జునుడిగా, పార్వతి భ్రమరాంబగా కొలువైన పురాతన క్షేత్రం. ఇటువంటి పుణ్యక్షేత్రం లో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా అటు కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు అధికంగా రావడం విశేషం. ఇటువంటి పవిత్ర పుణ్యక్షేత్రం ప్రధాని నరేంద్రమోడీ ఆ పరమ శివుడి అనుగ్రహం కోసం ప్రత్యేక పూజలు కూడా చేయడం జరిగింది. అలాంటి పుణ్యక్షేత్రం లో పరమ శివుని మీద భక్తితో మాలాధారణ వేసిన శివ భక్తులు పార్వతి పరమేశ్వరుల దర్శనం కోసం తరలివచ్చారు. అయితే స్వామి అమ్మవారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న గంటలు తరబడి వేచి చూడలేక ఓపిక నశించిన శివభక్తులు గేట్లను కూడా లెక్క చేయకుండా దర్శనం కోసం అరటిపడటం తో అక్కడ నియంత్రణ కోల్పోయి భక్తులను క్రమబద్ధీకరణ చేయలేక ఆలయ అధికారులు చేతులెత్తేశారు. ముందస్తు ప్రణాళికలు భక్తుల తాకిడి దృష్టిలో ఉంచుకుని తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన పోలీసు వ్యవస్థ విఫలం కావడం వెరసి పరమ పవిత్రమైన శ్రీశైలం లో శివ పార్వతుల సాక్షిగా శివయ్యలపై ఏఎస్పీ యుగంధర్ బాబు లాఠీతో శివపూజ చేయడం జరిగిపోయింది ఇక్కడ ప్రధానంగా ఉత్సవాల ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్ ఆజాద్ ఎక్కడ ఉన్నా తన మార్క్ చూపించడం ఆనవాయితీ. మార్క్ అంటే అది ఏదయినా కావచ్చు.దుర్గగుడి కావచ్చు, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ కార్యనిర్వాహక అధికారిగా ఉన్నప్పుడు గతంలో శ్రీశైలం ఈవో ఉన్నప్పుడు కావచ్చు ఆయన స్టైలే వేరని చెప్పాలి.అలాంటి అధికారులు ఉత్సవాల ప్రత్యేక అధికారి గా ఉన్నప్పుడు ఇలాంటి ప్రత్యేక తలు చోటుచేసుకోవడం లో పెద్దగా ఆచ్చర్య పడాల్సిందేమి ఉండదు ఇక ఎస్ ఐ నుంచి ఏ ఎస్పీ గా ఉన్న యుగంధర్ బాబు గురించి కొత్తగా చెప్పేదేమి ఉండదు.ఆయన కోణం మరోకోణం. ఆగ్రహం కట్టలు తెంచుకుంటే లాఠీలు విరగాల్సిందే అయితే అవి సైబర్ లాఠీలు కాబట్టి అంత త్వరగా విరిగే అవకాశం లేకపోయింది. కానీ అక్కడ జరిగిన తతంగం అంత యావత్ ప్రపంచానికి చాలా త్వరగా చేరిపోయేంత సాంకేతిక పరిజ్ఞానం ఉండటం కూడా ఒక విధమైన ఇబ్బంది, మరొక రకమైన మంచి.కాబట్టి పాలకులు ఎప్పుడు కూడా తమకు ప్రణాళికలు వేసేంత తెలివి తేటలు లేకపోతే అందుకు తగ్గ అధికారులని నియమించడం ద్వారా ఇలాంటి సంఘటనలుపునరావృతం కాకుండా ఉంటాయనేది ఆధ్యాత్మిక చింతన కలిగిన వారి అభిప్రాయం.

## అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలకు
# సకాలంలో సమాధానాలు పంపండి



జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. ఈసమావేశాలు ఈనెల 11 నుండి మొదలై మార్చి 12వ తేది వరకు జరిగే అవకాశం ఉంది.రానున్న సమావేశాల నిర్వహణపై మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సకాలంలో సమాధానాలు పంపాలని ఆదేశించారు.సభ్యులు అడిగిన ప్రశ్నలకు నెల రోజులైనా సమాధానాలు రాకపోడవం చూస్తున్నామని ఇకపై అలా జరగకుండా సకాలంలో సమాధానాలు పంపేలా చూడాలని కార్యదర్శులను స్పీకర్ ఆదేశించారు. వచ్చే వర్షాకాల అంసబ్లీ సమావేశాలను నేషనల్ ఇ-విధాన్ కింద డిజిటల్ విధానంలో సభ నిర్వహణకు కృషి జరుగుతోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఈబడ్జెట్ సమావేశాల అనంతరం మొదలుపెట్టు వచ్చే వర్షాకాల సమావేశాల నుండి అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు.

సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రశ్నల అవర్,జీరో అవర్లో సభ్యులు అడిగే ప్రశ్నలను నమోదు చేసుకుని వాటికి సకాలంలో సమాధానాలు పంపేందుకు వీలుగా ప్రతి శాఖ నుండి ఒక నోడలు అధికారిని నియమించడం జరిగిందని వివరించారు.అసెంబ్లీకి సంబంధించి 283 ప్రశ్నలకు,శాసన మండలికి సంబంధించి 562 ప్రశ్నలకు ఇంకా వివిధ ప్రభుత్వ శాఖల నుండి సమాధానాలు పంపాల్సి ఉందన్నారు. దీనిపై వెంటనే సంబంధిత శాఖల కార్యదర్శులు తక్షణ చర్యలు తీసుకుని అసెంబ్లీకి సమాధానాలు పంపాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.సభలో సభ్యులు అడిగే ప్రశ్నలను మానిటర్ చేసేందుకు వీలుగా జిఏడిలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను కూడా సిద్ధం చేశామని ఆపోర్టల్ ద్వారా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి సకాలంలో సమాధానాలు పంపేందుకు కృషి చేయడం జరిగుతుందని పేర్కొన్నారు.ఈసమావేశంలో ఉప సభాపతి కె.రఘు రామకృష్ణ రాజు మాట్లాడుతూ సభ్యులు అడిగే ప్రశ్నలకు ఆయా శాఖలు సకాలంలో సమాధానాలు పంపితే వాటిని సభ్యులు చదివి సన్నద్ధంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని కావున సకాలంలో సమాధానాలు పంపాలని కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణ బాబు,ఎస్ ఎస్ రావత్,ఆర్పి సిసోడియా,ఎక్స్ అఫిషియో స్పెషల్ సిఎస్ బి.రాజశేఖర్,పలువురు ముఖ్య కార్యదర్శులు,

## నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 సబ్జెక్టులకు ఈ పరీక్ష జరనుంది.

## పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్



వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా ముఖ్యమంత్రి సవివరంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య అంశాలను ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా ఎత్తివేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆర్డర్ వల్ల ప్రాజెక్టు అమలులో తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు వల్ల పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అలాగే ఫేజ్-ఎఎ పనులకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫేజ్-ఎఎలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు. ÷రిలిదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదిత పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. తాగు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టుగా చెప్పుకొచ్చారు సీఎం. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా దీనికి అనుమతులు మంజూరు చేసి సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదం పరిష్కరించాలని కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, దీని ఆధారంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు. గోదావరి జలాల పంపకంపై ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య కొనసాగుతున్న వివాదంపై కూడా చర్చించారు. ఈ వివాదం పరిష్కారం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు సీఎం. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు చేపట్టిన చర్యలపై సీఎం తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ ఎంపీలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## క్యూబాకు విమాన సర్వీసులు కొనసాగుతాయి

ఆదివారం అంతర్జాతీయ విమానయాన సంస్థలకు నోటీసు (నోటమ్) జారీ చేసిన అనంతరం ఈ పకటన వెలువడింది. యుఎస్ 'చమురు ముట్టడి' కారణంగా ఫిబ్రవరి 10 నుండి క్యూబా విమానాశ్రయాలలో విమాన ఇంధనం ఖాళీ అయిందని నోటీసులో పేర్కొంది. దీంతో నెలరోజుల పాటు మార్చి11వ తేదీవరకు దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు ప్రభావితం కానున్నాయని తెలిపింది. నోటీసుకు ప్రతిస్పందనగా, విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించడానికి అత్యవసర చర్యలను చేపట్టాయి. తన విమానం రౌండ్-ట్రిప్ సర్వీసును పూర్తి చేయడానికి తగినంత ఇంధనాన్ని తీసుకుని మెక్సికో నుండి విమానం బయలుదేరుతుందని వివా ఏరోబస్ ప్రకటించింది. హవానా నుండి మాడ్రిడ్ వెళ్లే విమానాల్లో ఇంధనం నింపుకోవడానికి డొమినికన్ రిపబ్లిక్‌లో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నట్లు స్పెయిన్‌కు చెందిన ఎయిర్ యూరోప్, ఐబీరియాలు తెలిపాయి. క్యూబాకు తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ కెనడా ప్రకటించింది.

## పెద్ద జీయర్ స్వామిపైనా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగించారు

తెలుగు రాయడమే రాని పెద్ద జీయర్ స్వామితో తెలుగులో లేఖ రాయించి సంతకం తీసుకోవడంపైన ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. వైయస్ జగన్‌ని హిందూ ద్వేషింగా చిత్రీకరించి రాజకీయంగా ఆయన్ను లేకుండా చేయాలన్న చంద్రబాబు క్షుద్ర రాజకీయ కుట్రలో సమిధలు కావొద్దని ఆయనకు భూమన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద జీయర్ స్వామికి విలువ లేకుండా పోయిందని, పది రోజులపాటు నిర్వహించే వైకుంఠ ఏకాదశి

పర్వదినాన్ని రెండు రోజులకు పరిమితం చేసిన సందర్భంగా ఈ విషయం బయటపడిందని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు ప్రలోభాలు, బెదిరింపులతో ధర్నాలు చేస్తున్న మఠాధిపతులు, స్వామీజీలు.. పరీక్షలకు పంపిన నెయ్యి శాంపిల్ చంద్రబాబు సీఎం అయ్యాక తీసుకున్నదేనని మరిచిపోయారా అని ప్రశ్నించారు. వైయస్ జగన్ ని హిందూ ద్వేషిగా చిత్రీకరించేందుకు చంద్రబాబు రాజకీయ క్రీడలో భాగస్వాములై వంతపాడుతున్న వారంతా రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకుంటారని భూమన కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం సమర్పించిన ప్రతిపక్షాలు

ఈ రోజు మధ్యాహ్నం 1.14 గంటలకు అవిశ్వాస తీర్మానాన్ని సమర్పించామని, 94(సి) నిబంధన ప్రకారం స్పీకర్ ఓంబిర్లాను తొలగించాలని కోరుతున్నామని అన్నారు. అవిశ్వాస తీర్మానంపై 119మంది సభ్యులు సంతకాలు చేశారు. వామపక్షపార్టీలు, కాంగ్రెస్‌తో పాటు ఆర్‌జెడి, సమాజ్‌వాది పార్టీ, డిఎంకెలు నోటీసుపై సంతకం చేశారు. అయితే తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు సంతకం చేసేందుకు నిరాకరించారు.ఎల్ఒపి రాహుల్‌గాంధీ కూడా సంతకం చేయలేదు. ఆయనను మాట్లాడేందుకు అనుమతించకపోవడం ప్రధాన అభియోగం. బిజెపి సభ్యుడు ఇద్దరు మాజీ ప్రధానులపై వ్యక్తిగత దాడులు చేశారని, ప్రతిపక్షాలు కోరినప్పటికీ స్పీకర్ ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూడా నోటీసులో పేర్కొన్నారు. ప్రధాని మోడీపై ఏదైనా ఊహించని చర్యకు పాల్పడే అవకాశం ఉందని తనకు కచ్చితమైన సమాచారం ఉందని స్పీకర్ సభలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. స్పీకర్ రాజ్యాంగ కార్యాలయాన్ని దుర్వినియోగం చేయడాన్ని సూచిస్తుందని నోటీసు తెలిపింది.

## భారత్ - అమెరికా ఒప్పందంపై విమర్శించిన ఖర్గే



ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు.

భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది. ఈ ఒప్పందంలో అదనపు ఉత్పత్తులు అంటే.. అర్థం ఇదే. ఈ విషయం మనకు తెలుసు. ఫిబ్రవరి 9న కొత్తగా విడుదల చేసిన వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో 'పల్స్' అనే పదాన్ని సైలెంట్‌గా జోడించింది. అయితే ఫిబ్రవరి 6, 2026న జారీ చేసిన భారత్ -- అమెరికా సంయుక్త ప్రకటనలో ఇవి లేవు. మరోవైపు బంగ్లాదేశ్ అమెరికా పత్తి దిగుమతులకి సున్నా శాతమే పన్నులు విధించగా.. భారత్ 18 శాతం పన్నులు విధించడాన్ని ఖర్గే విమర్శించారు. 18 శాతం పన్నులు విధించడాన్న పెద్ద విజయంగా మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోందని ఖర్గే ఆరోపించారు. అమెరికా భారత రైతుల కంటే బంగ్లాదేశ్‌ను ప్రోత్సహించి.. తన సొంత లాభాలను కాపాడుకుంది. తిరుపూర్, సూరత్‌వంటి వస్త్ర కేంద్రాలు 18 శాతం పన్నుల పరిధిలోకి రావడంతో భారతీయ వస్త్ర రంగానికి డబుల్ దెబ్బ తగిలింది. మొత్తంగా చూస్తే.. ఇది విజయమా? లేదా ఎప్‌స్టీన్ ఫైల్స్ బలిపీఠం వద్ద భారతదేశం యొక్క జాతీయ ప్రయోజనాలను, ఎగుమతి ఇంజిన్‌ను త్యాగం చేసే ప్రజా సంబంధాల ద్రోహమా అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని విమర్శించారు.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్..

సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రుల తో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చుని అధికారులు భావిస్తున్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, ఫిబ్రవరి 11, 2026


# అభివృద్ధికి ప్రతీకగా బందరును తీర్చిదిద్దుతా

**- ఇప్పటికే రూ.54 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం**

**- రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు తొలి ప్రాధాన్యం**

**- మచిలీపట్నంలో పలు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం

నియోజకవర్గంలోని ప్రతి వీధికి, ప్రతి గ్రామానికీ మంచినీటి సదుపాయం, రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ నిధుల్లో రూ.90 లక్షలతో మంగినపూడి బీచ్ వద్ద, రూ.60 లక్షలతో పోతేపల్లి జ్యూవెలరీ పార్కు వద్ద సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోతేపల్లి జ్యూవెలరీ పార్కులోని పలు పరిశ్రమలు, షాపుల్లో కలియదిరిగారు. జ్యూవెలరీ తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోతేపల్లి జ్యూవెలరీ పార్కు మన అస్తిత్వానికి నిదర్శనం. అలాంటి కళను కాపాడుకోవడంతో పాటుగా, తగిన గుర్తింపు తీసుకు రావడం, పారిశ్రామికవేత్తలకు సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెడతానన్నారు.

అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మచిలీపట్నంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.54 కోట్లు ఖర్చు చేశాం. రోడ్లు అన్నింటినీ అభివృద్ధి చేస్తున్నాం.మంగినపూడి బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నందువలన జనాభా పెరుగుతున్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. అదే సమయంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కూడా రోడ్లను పూర్తి చేశాం. డ్రైన్లను కూడా పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.పోతేపల్లి జ్యూవెలరీ పార్కు ను మోడల్ పార్కుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతానికి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలున్నాయి. ఎంతో ప్రఖ్యాతి గాంచిన గోల్డ్ కవరింగ్ జ్యూవెలరీ పరిశ్రమలున్నప్పటికీ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ప్రధానంగా డ్రైనేజీ సమస్యల కారణంగా ఇక్కడ పని చేసే మహిళలు అనారోగ్యం పాలవుతున్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణంతో పాటుగా, డ్రైనేజీ పనులను కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లపై ఎక్కడా మురుగు నిలిచేందుకు ఆస్కారం లేకుండా చూడాలని, అవసరమైతే రోడ్డును ఎత్తు చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో రాజ్య స భ సభ్యులు చిరంజీవి నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఆటోనగర్ ప్రాంతంలో ఓవర్ హెడ్ ట్యాంకు లేకపోవడంతో తాగునీటికి ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. త్వరలోనే ఏపీఐఐసీతో సంప్రదించి ఆటోనగర్లో ఓవర్ హెడ్ ట్యాంకర్ ఏర్పాటు చేస్తాం. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినప్పటికీ గత ఐదేళ్ల నిర్లక్ష్యంతో ట్రాక్ పాడైంది. భవిష్యత్తులో మరింత సుందరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రచిస్తాను. మోడల్ పార్కుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ , గోపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### శాసనసభకు రాకపోవడం

# ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్లే

**చర్చల స్థానంలో అరాచక ప్రవర్తనకే వైసీపీ అలవాటు పడింది**



**151 నుంచి 11కి పడిపోవడమే వైసీపీ పాలనపై ప్రజల తీర్పు**

**22-Aను ఆయుధంగా మార్చి రైతులను వైసీపీ ఇబ్బంది పెట్టింది**

**ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు**

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

అసెంబ్లీలో జరిగే చర్చలకు దూరంగా ఉండటం అంటే ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్లే అని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. మంగళ వారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. రేపటి నుంచి 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, శాసనసభ సభ్యుల విధులు, బాధ్యతలు గుర్తు చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం. శాసన వ్యవస్థను గౌరవించడం, సభలో ప్రజా సమస్యలు ప్రస్తావించడం, రాష్ట్ర అభివృద్ధిపై జరిగే చర్చల్లో పాల్గొనడం, చట్టాల రూపకల్పనలో సలహాలు సూచనలు ఇవ్వడం.. ఇవన్నీ ఒక శాసన సభ్యుడికి ఉన్న ప్రాథమిక బాధ్యతలు.

కానీ వైసీపీ శాసనసభా పక్షం గత నాలుగు సమావేశాలకు డుమ్మా కొట్టడం ద్వారా ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరించింది.

**సభకు రాకుండా అరాచక ప్రవర్తన – ఇది ఎమ్మెల్యేలకు తగునా?**

గవర్నర్ ప్రసంగం రోజున మొక్కుబడిగా రావడం, పేపర్లు చించేయడం, విసిరికొట్టడం, సభ నుంచి వెళ్లిపోవడం — ఇదే వైసీపీ శాసన సభ్యుల తీరు. వేలాది మంది ఆశలతో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చేయాల్సిన పని ఇదేనా అని వైసీపీ ఎమ్మెల్యేలను, శాసనసభా పక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. 19 నెలలుగా చట్టసభ సభ్యులుగా మీ ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించారా? చేయకపోతే శాసనసభ సభ్యులుగా కొనసాగేందుకు మీకు నైతిక అర్హత ఉందా?

**నియోజకవర్గ సమస్యలపై నోరు మెదపని ఎమ్మెల్యేలు**

తమ నియోజకవర్గ సమస్యలను ఏనాడూ సభలో ప్రస్తావించని ఎమ్మెల్యేలు, చట్టాల రూపకల్పనపై ఒక్కసారి కూడా నిర్మాణాత్మక చర్చ చేయని శాసన సభ్యులు, శాసనసభ సభ్యులుగా వ్యవహరించడం ఎంతవరకు నైతికమో వైసీపీ నేతలు ఆలోచించాలి. శాసనసభ పట్ల గౌరవం ఉంటే, శాసన వ్యవస్థపై నమ్మకం ఉంటే, కనీసం ఇప్పుడైనా సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలి.

**ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వేదిక సిద్ధంగా ఉంది**

చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, ఏ అంశంపైనైనా చర్చించడానికి, ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. సహేతుకమైన విమర్శలు, నిర్మాణాత్మక ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వెనుకాడదు. కానీ సభకు రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోవడం, శాసనసభను అవమానించడం వైసీపీ అలవాటుగా మారింది.

**ప్రజలు ఎందుకు 151 నుంచి 11కి పరిమితం చేశారు?**

ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన, విధ్వంసకర విధానాలు, వ్యవస్థల భ్రష్టుపట్టింపు, రాష్ట్ర అభివృద్ధి నాశనం చేశారు.. ఇవన్నీ చూసిన ప్రజలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకం ఉంచి కూటమికి 164 సీట్లు ఇచ్చారు. 151 నుంచి 11కి పడిపోయిన వైసీపీ ఇప్పటికైనా తన ఘోర పరాజయానికి కారణాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**బడ్జెట్ సమావేశాలకు దూరం – ప్రజా హక్కుల కాలదన్నడం**

బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి. శాఖల కేటాయింపులపై నచ్చకపోతే కట్ మోషన్లు పెట్టే అవకాశం ఉంటుంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తే మహత్తరమైన అవకాశం ఉంటుంది. కానీ ఈ అవకాశాలన్నింటినీ కాలదన్నుకుంటూ, నిరంకుశ ఆలోచనలతో సభకు రాకుండా ఉండటం ప్రజలకు అసహనాన్ని కలిగిస్తోంది.

**భూవివాదాల రాజకీయం – 22Aను ఆయుధంగా వాడిన వైసీపీ**

వైసీపీ పాలనలో భూవివాదాలు విపరీతంగా పెరిగాయి. నచ్చితే ఫ్రీ హోల్డ్, నచ్చకపోతే 22-A — ఇదే వైసీపీ విధానం. తాడేపల్లి–ఉండవెల్లిలో స్వయాన జగన్ తన హెలీప్యాడ్ కోసం ఒక రైతుకు చెందిన 10 ఎకరాల భూమిని 22-Aలో చేర్చి ఇబ్బంది పెట్టిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. ఐదేళ్లలో 13.59 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేయగా, అందులో 5.74 లక్షల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని, 8,462 అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు రెవెన్యూ శాఖే తేల్చింది.

**భయంతోనే సభకు రాకుండా వైసీపీ నాయకులు**

భూములను వివాదాస్పదం చేసి, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టించి, అవినీతిమయమైన పాలన సాగించిన కారణంగానే జగన్మోహన్ రెడ్డి ఈరోజు శాసనసభలో మాట్లాడేందుకు భయపడుతున్నారు. అందుకే సభకు ముఖం చాటేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసన వ్యవస్థకు తీవ్ర అవమానం.

**శాసనసభ హుందాతనం కాపాడాలి**

ఇప్పటికే 19 నెలలు గడిచాయి. 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. ఇప్పటికైనా వైసీపీ బుద్ధి మార్చుకొని శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి, చట్టాల రూపకల్పనలో భాగస్వాములు కావాలి. శాసనసభ హుందాతనాన్ని పెంచే విధంగా వ్యవహరించాలి. రేపటి నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని కాల్వ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలంలో శివస్వాములపై లాఠీఛార్జ్ అమానుషం

**- లాఠీ చార్జ్ చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలి**

**- నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలి**

**వెల్లంపల్లి శ్రీనివాస్ డిమాండ్**



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాలను, భక్తుల భద్రతను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదే తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు భక్తుల మృతి చెందగా, సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు, కాశీబుగ్గ తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించారని గుర్తు చేశారు. తాజాగా మహాశివరాత్రి వేళ శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులపై లాఠీఛార్జ్ చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు కనీస సౌకర్యాలు కల్పించడంలోనూ, ఆలయాల్లో జరుగుతున్న వరుస దుర్ఘటనలను నివారించడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు నోరెత్తడం లేదని నిలదీశారు. శ్రీశైలంలో శివస్వాములపై లాఠీఛార్జ్ కి పాల్పడ్డ ఏఎస్పీపై చర్యలు తీసుకోవడంతో పాటు నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఏమన్నారంటే..

**కూటమి పాలనలో భద్రత కరువైన భక్తులు...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలకు వచ్చే భక్తులకు భద్రత లేకుండా పోతుంది. ఇప్పటికే పలుదఫాలుగా ఈ విషయం స్పష్టమైంది. శివరాత్రి పర్వదినాన వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది శివభక్తులు శ్రీశైలం వస్తారు. తిరుమల తర్వాత శ్రీశైలం పెద్ద దేవస్థానం కావడంతో భక్తులు రద్దీ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో కాలినడకన శైవ మాల ధరించి... శ్రీశైలం వచ్చే భక్తులకు 30-40 రోజుల వరకు దర్శనానికి అనుమతి ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 7 రోజులకే పరిమితం చేసి భక్తులు కాలినడకన వెళ్లే అవకాశం లేకుండా చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా.. పక్కనే ఉన్న తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా కాలినడకన శ్రీశైలం దర్శనానికి వస్తారు. అలాంటి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వారికి సౌకర్యాలు కల్పించలేదు సరికదా. భక్తులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం అత్యంత దుర్మార్గం. భక్తులకు రక్షణ కల్పించాల్సిన ఏఎస్పీ స్థాయి అధికారి వారిపై లాఠీ ఝులిపించడం అమానుషం. చిన్న పిల్లలకు, దివ్యాంగులకు, మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించలేదు. భక్తులకు మంచినీళ్ళు ఏర్పాటు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైంది. నిత్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనితలు దీనిపై ఏం సమాధానం చెబుతారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను పూర్తిగా దెబ్బతీసిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు శ్రీశైలం మల్లన్న దేవస్థానాన్ని కూడా భ్రష్టుపట్టించే పనిలో పడింది. అందులో భాగంగానే భక్తులకు కనీస సౌకర్యాలు, మంచినీళ్లు కూడా అందించలేని దుస్థితిలో ఉంది. మరోవైపు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లక్షలాదిగా మాల ధారణతో మల్లన్నస్వామి దర్శనానికి వచ్చే భక్తులపై లాఠీలతో కొట్టి గాయపర్చడం ద్వారా ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?

**అయ్యప్పలను అవమానించిన చరిత్ర చంద్రబాబుదే..**

గతంలోనే అయ్యప్ప స్వామి మాలధారణ వల్లే మద్యం విక్రయాలు తగ్గిపోయాయంటూ ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ అయ్యప్ప స్వామి భక్తులను అవమానించేలా మాట్లాడిన ఘనత చంద్రబాబుది. అంటే ఆదాయం కోసం మాలధారణపైనా నీచమైన వ్యాఖ్యానాలు చేసిన మీరా హిందువు? ఇలాంటి దుర్మార్గమైన పనులా మీరు చేసేది? స్థానిక కూటమి ఎమ్మెల్యే కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్ తీసుకోవడం మినహా భక్తులకు కల్పించిన సౌకర్యాలు శూన్యం. భక్తులు ఎండ బారిన పడకుండా కనీసం చలువ పందిళ్లు ఏర్పాటుతో పాటు, తాగునీటి సరఫరా, రోడ్లపై మ్యాట్ లు వంటి వేవీ ఏర్పాటు చేయకపోవడం దారుణం. కనీసం తాగేందుకు నీళ్ళు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం.. ఆలయాన్ని నిర్వహించలేకపోతే మూసుకోవాలని మండిపడుతున్న భక్తుల శాపనార్ధాలు కూడా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు. మంత్రుల కోసం గంటల తరబడి చిన్న పిల్లలతో ఉన్న మహిళలను మానవత్వం లేకుండా దర్శనాలు నిలిపివేశారు. సామాన్య భక్తులను దేవుడికి దూరం చేస్తున్నారు.

**దర్శనానికి వస్తే - లాఠీ దెబ్బలా?**

హోంమంత్రి అనితను సూటిగా ప్రశ్నిస్తున్నాను... మీడియా ముందు నీతులు చెప్పే మీరు... పవిత్రమైన దేవాలయ ప్రాంగణంలో భక్తుల మీద లాఠీఛార్జీ చేయడం ద్వారా మీ ఎస్పీ ఘోరమైన తప్పిదానికి పాల్పడ్డారు. దానికి బాధ్యతగా మిమ్నల్ని భర్తరఫ్ చేయాలని, లేని పక్షంలో జరిగిన దానికి మీరే నైతిక బాధ్యత వహిస్తూ మీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తన శాఖ మీద కనీసం పట్టు, అవగాహన లేదు. గతంలో శైవమాల వేసుకుని కాలనడక ద్వారా వచ్చే భక్తులకు 30 రోజులకు పైగా దర్శనానికి అవకాశం కల్పిస్తే.. దాన్ని 7 రోజులకు కుదిస్తే భక్తుల రద్దీ పెరుగుతుందన్న సంగతి మీకు తెలియదా? తద్వారా భక్తుల రద్దీ పెరుగుతుందని ఎందుకు అంచనా వేయలేకపోయారు? వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు విఫలమయ్యారని మండిపడ్డారు. పల్లకీ సేవ, కళ్యాణోత్సవంతో సహా పలు ప్రత్యేక సేవలను కూడా రద్దు చేసినా.. భక్తులకు మాత్రం దర్శనం కల్పించలేక పోవడం దారుణం. ఏఐ టెక్నాలజీ వాడుతున్నాం, సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మీరు చెప్పిన పెద్ద మాటలు ఏమయ్యాయి? పోలీసు శాఖకు, రెవెన్యూ, దేవాదాయ శాఖ, అటవీ శాఖలకు మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

**దైవదర్శనమంటే భయపడుతున్న భక్తులు..**

రాష్ట్రంలో ఏదైనా పండగ వచ్చిందంటే చాలు.. తొక్కిసలాటలు, లాఠీఛార్జీ, భక్తుల మీద దాడులు భక్తులు మృతి కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా మారింది. గుడికి దర్శనానికి వెళ్లామంటే కూడా భక్తులు భయపడే పరిస్థితి వచ్చింది. ఇది కూటమి దిక్కుమాలిన ప్రభుత్వానికి నిదర్శనం. ఈ ప్రభుత్వం హిందూ ద్రోహి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహా కూటమి నేతలు హిందూ ద్రోహిగా మిలిపోవడం ఖాయం. ఇప్పటికైనా కూటమి పెద్దలు కళ్లు తెరిచి శివరాత్రి సందర్భంగా పట్టశీమ, కోటప్ప కొండతో పాటు రాష్ట్రంలో అన్ని శైవ క్షేత్రాల్లోనూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాలని వెల్లంపల్లి శ్రీనివాస్ సూచించారు. శ్రీశైలంలో శివస్వాముల మీద దాడి చేసిన ఏఎస్పీ మీద చర్య తీసుకోవడంతో పాటు నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలని వెల్లంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# రైజ్‌తో మహిళల ఆర్థిక సాధికారతకు పునాది

**- వన్ ఫ్యామిలీ - వన్ ఆంత్రప్రెన్యూర్ లక్ష్య సాధనకు కృషి**

**- రైజ్ కేంద్రం కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ**

**- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ (రైజ్) కేంద్రం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు విశేషంగా తోడ్పాటు లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు రైజ్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు.

ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. మహిళలకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ సహకారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న వన్ ఫ్యామిలీ – వన్ ఆంత్రప్రెన్యూర్ సాధనలో రైజ్ కేంద్రం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు రైజ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకుని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు ఉత్పత్తి దశ నుంచి మార్కెటింగ్ దశ వరకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైజ్ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ చేపడుతూ, నాణ్యమైన శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత కీలకం

**- సురక్షిత బ్యాంకింగ్‌పై అవగాహన పెంపొందించుకోవాలి**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందని.. ప్రతిఒక్కరూ తప్ప నిసరిగా సురక్షిత బ్యాంకింగు విధా నాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులతో కలిసి ఆర్‌బీఐ – ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల (ఫిబ్రవరి 9 నుండి 13 వరకు)కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందేందుకు కూడా అవగాహన అవసరమన్నారు. ఈ నేపథ్యంలో వారోత్సవాల్లో భాగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తన, బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, జీఎం డీఐసీ మధు, ఎస్‌బీఐ కోఆర్డినేటర్ జగదీష్, కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్ మంజూరు :జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ లో వారి అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నెం. 84 లోని నిబంధనల ప్రకారం 308 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేశామన్నారు. ఇంకా అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి, వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఈనెల 24వ తేదీన జరిగే మూడో విడత సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

అక్రిడిటేషనులు మంజూరు కానీ పాత్రికేయులు వారి అర్హతకు సంబంధించి ఆధార పత్రాలు, అనుబంధ పత్రాలు జతపరచి మరల సమర్పించిన యెడల పరిశీలించి అక్రిడిటేషనులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఉన్న వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, మీడియా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి



బుధవారం 11, ఫిబ్రవరి 2026

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

సాంకేతిక సమస్యలు ఉంటే గ్రీవెన్స్ నమోదు చేసి పరిష్కారం అయ్యేలా చూడాలి

ఏలూరు రూరల్ మండలం డిప్యూటీ ఎంపీ డి ఓ చింతమనేని విష్ణు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

రూరల్ మండల పరిధిలోని మల్కాపురం గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ డిప్యూటీ మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి చింతమనేని విష్ణు చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరు నమోదుతో పాటు వారి విధుల నిర్వహణ, పని తీరును పరిశీలించారు. అనంతరం సచివాలయ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో సచివాలయ సిబ్బంది స్నేహపూర్వకంగా మెలుగుతూ వారికి తెలియని అంశాలను సహనంతో వివరించి ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వము అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడడంతో పాటు వారి సమస్యలను కూడా పరిష్కరిస్తూ ప్రజల నుంచి మన్ననలు అందుకోవాలని ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి డిప్యూటీ ఎంపీడీఓ చింతమనేని విష్ణు సూచించారు.

## మోడరన్ ఫౌండేషన్ తరపున మంత్రి సుభాష్ కి ప్రజా విజేత పురస్కారం.

–మోడరన్ అధినేత జి వి రావు చేతుల మీదుగా ప్రదానం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం మోడరన్ ఫౌండేషన్ తరపున కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి ప్రజావిజేత పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి సుభాష్ కి ప్రజావిజేత పురస్కారం అందజేయటం ఆనందంగా ఉందన్నారు. ప్రజాసేవలో మమేకమవుతున్న పలువురు ప్రముఖులకి మోడరన్ ఫౌండేషన్ తరపున పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మోడరన్ జూనియర్ కాలేజీలో చదువుతున్న జెఈఈ సెక్షన్ విద్యార్థులతో ముచ్చటించారు. ఇటీవల జరిగిన జెఈఈ సెషన్ –1 పరీక్ష గురించి మంత్రి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాము జెఈఈ పరీక్ష బాగా రాసామని, మెరుగైన ఫలితాలు సాధిస్తామని మోడరన్ విద్యార్థులు మంత్రి సుభాష్ కి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను సామాన్యులకి అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్న మోడరన్ అధినేత జి. వి. రావు అభినందనీయులన్నారు. మోడరన్ ఫౌండేషన్ నుండి ప్రజా విజేత పురస్కారం పొందడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఈనెల 12వ తేదీన జరగనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు యూనియన్ నాయకుడు రాజులపాటి చంటి కార్మికులను కోరారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం నెక్క లంగొల్లగూడెం కుశలవ ఫ్యాక్టరీ సమీపంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ, గోడ పోస్టర్లు అతికించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తు న్నామని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సమ్మెలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో పోలవరం నియోజకవర్గ స్థాయి ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం

### విలేకర్లకు పోస్టల్ బీమా అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పోలవరం నియోజకవర్గ స్థాయి ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండలానికి చెందిన 45 మంది పాత్రికేయులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సొంత నిధులతో పోస్టల్ బీమా పాలసీలు చేయించి అందజేశారు. ఇది జర్నలిస్టుల సంక్షేమంపై ఆయనకు ఉన్న ప్రేమ, గౌరవం, బాధ్యతను మరోసారి చాటిందని పాత్రికేయులు ప్రశంసించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "సమాజానికి నిజాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం. ప్రజాస్వామ్య వ్యవస్థకు మీడియా వెన్నెముక లాంటిది. జర్నలిస్టులు ఎలాంటి ఆర్థిక, భద్రతా ఆందోళనలు లేకుండా నిర్భయంగా పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ బీమా కార్యక్రమాన్ని చేపట్టాను. భవిష్యత్తులో కూడా పాత్రికేయుల సంక్షేమానికి నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాను" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు



రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బాసిన రాజబాబు, జీలుగుమిల్లి మండల మాజీ ఉపాధ్యక్షులు ఎంపీపీ గుడపాటి అరుణ్ కుమార్, బండారు అనిల్, చిర్రి శ్రీనివాస్, కోలా మధు, తాటాకుల గూడు పంచాయతీ సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన తాటాకుల గూడెం అధ్యక్షులు రాయి సుబ్బారావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు. టీబీ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవాలి

### డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్ ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షులు నిక్షయ మిత్ర డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు మరియు రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో 20 మంది టీబీ మందులు వాడు వారికి పోషకాహారం కిట్లు అందజేశారు. ఈఅలాగే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో 35మంది గర్భిణీ స్త్రీలకు ప్రతినెల పోషకాహారం కిట్లు అందిస్తున్నామని రోటరీ అధ్యక్షులు రామకృష్ణ ఆనందరాజు తెలిపారు






ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవాలని అలాగే గర్భిణీ స్త్రీలు అదనపు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ లంకలకోడేరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి టీబీ యూనిట్ నందు పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. ఈ మందులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి నెల 35 మంది గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు చేసి సలహాలు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్. రోటరీ అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు. రోటరీ కార్యదర్శి పోతబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్నబత్తుల శ్రీనివాస్ రావు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. ఎస్ టి ఎస్ కే. సత్తిబాబు. సూపర్వైజర్ జి ఉదయ చందర్. ఎస్.కె అమలేశ్వర రావు. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక. ఎల్ టి లు కే వరప్రసాద్. సిహెచ్ ప్రసాద్ లు. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## అంగన్వాడీ ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి ఎమ్మెల్యే ని కలిసిన అంగన్వాడీలు వారి సమస్యల మీద ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేస్తానని జీవో నెంబర్ 8 ఇచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం డ్యూటీ అమలు చేయటానికి గైడ్లెన్స్ రూపొందించలేదు 2025 డిసెంబర్ నాటికి కొంతమంది రిటైర్మెంట్ అయినారు కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారు. వారికి ఎటువంటి బెనిఫిట్ అందలేదు. అంగన్వాడీలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. వర్కర్లకు



ప్రమోషన్లు ఇవ్వాలి ఫ్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ అందజేయాలి. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు రిలాక్సేషన్ ఇచ్చి గ్రాడ్యుటి అమలకై మెయిన్ సెంట్రల్‌గా మార్చాలి గ్రాడ్యుటి అమలకు గైడ్లెన్స్ రూపొందించి వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలి. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అందజేయాలి హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలి మే నెలలో పూర్తిగా వేసవి సెలవులు ఇవ్వాలి. లబ్ధిదారులకు ఆయిల్, కందిపప్పు క్వాలిటీ పెంచాలి. మెనూ చార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరాపరా చేయాలి. తదితర డిమాండ్లతో ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు, సిఐటియు అధ్యక్షురాలు ఊర్ల నాగమణి, బుట్టాయిగూడెం ప్రాజెక్టు లీడర్ కే పుష్ప రామలక్ష్మి, తెల్లం వేస్తేరు, జయలక్ష్మి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బడే చంటి పుట్టినరోజు వేడుకలు

–విద్యార్థులకు పుస్తకాలు అందజేత



ప్రజాభూమి ఏలూరు జిల్లా

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పుట్టినరోజును పురస్కరించుకొని అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక 7వ డివిజన్, బాలగంగాధర్ తిలక్ ఓరియంటల్ మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థుల మధ్యలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి, ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు,డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులు 5 గురికి 5000 చప్పున 25,000 రూపాయలు శాసనసభ్యులు బడేటి చంటి చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ సేవలో అభినందనీయం అని కొనియాడారు. అనంతరం అమ్మనాన్న చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మారం అను, 7వ డివిజన్ ఇంచార్జ్ రాజా మురళీకృష్ణ,ట్రస్ట్ సభ్యులు మారం జైసూర్య, విజయ్ వర్మ, లాయర్ సురేష్, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, బండ్రెడ్డి వాసు, మాస్టారు శ్రీను, తోట శ్రీనివాస్, మెరుగు నాగార్జున, సత్యనారాయణ,జానా వాసు, అందే మహేష్ ,ఆర్కే రామకృష్ణ, గోకా నెహ్రూ ,షేక్ కరీముల్లా ఎమ్మెల్యే బడేటి చంటి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు గుర్తింపు సంఖ్యతోనే ప్రభుత్వ లబ్ధి

### పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి, వడ్లమాను గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జె. భవాని పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నదని, ఈ సంఖ్య ప్రభుత్వ పథకాల లబ్ధికి ఎంతో అవసరమని తెలిపారు. స్వంత భూమి కలిగిన ప్రతి రైతు అర్హుడని, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబరు, పట్టాదారు పాస్‌పుస్తకం తీసుకుని రైతు సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు అనంతరం మొబైల్‌కు వచ్చే ఓటీపీని తెలియజేస్తే గుర్తింపు సంఖ్య





కేటాయిస్తారని వివరించారు. అనంతరం వరి పొలాలను సందర్శించిన ఆమె కాండం తొలుచు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. నారుమడి నుంచి ఈనిక దశ వరకు ఈ పురుగు ఆశించి మొవ్వు ఎండిపోవడం, తెల్ల కంకులు రావడం జరుగుతుందని తెలిపారు. నివారణకు క్లోరిపైరిఫాస్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును పిచికారీ చేయాలని, చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు లేదా కార్బోఫ్యూరాన్ గుళికలను నిర్ణీత మోతాదులో వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బడేటి జన్మదినోత్సవం సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్

### మీడియా కో- ఆర్డినేటర్ చల్లా ప్రసాద్, నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

సేవే సంస్కారవంతమైన ప్రజాహిత సంకల్పంగానెంచి జనాభిమానపాత్రునిగా, సమాజహితాభిలాషిగా పేరుగాంచిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి నిరంతరం ఆ దిశగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ అటు ప్రజలకు, ఇటు నాయకులు, కార్యకర్తలకు స్ఫూర్తివంతంగా నిలుస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కో – ఆర్డినేటర్ చల్లా వెంకటసత్య వరప్రసాదరావు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం పేర్కొన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 12వ తేదీ గురువారం పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. ఎక్కడా ఆడంబరాల జోలికి పోకుండా తాను అనుకుంటోన్న సేవా కార్యక్రమాలను ఆచరణలో పెట్టేస్తే,పిన్నల దగ్గర్నుండీ పెద్దల వరకూ అందరికీ ఉపయుక్తమైన సేవలను అందించడంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముందుంటున్నారని పేర్కొన్నారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఆయన రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని, గడిచిన 19నెలల కాలంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, పుస్తకాలు, పెన్నులు, వీధి వ్యాపారస్తులకు తోపుడు బండ్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, క్యాన్సర్ పేషంట్లకు ఆర్థిక సాయం, అవసరార్థులకు చెప్పలేనంత ఆర్థిక గుప్తదానాలు చేసినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన అనంతరం మరో వినూత్న, ఉపయుక్తమైన సేవలకు ఎమ్మెల్యే బడేటి చంటి నాంది పలికారన్నారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ గురువారం ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశ్రం ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చల్లా ప్రసాద్, చోడే వెంకటరత్నం తెలిపారు. ఈ మెగా వైద్యశిబిరంలో కంటివైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను ఎమ్మెల్యే సొంత నిధులతో చేయించడంతో పాటూ కళ్ళజోళ్ళు అవసరమైన వారికి వాటిని ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే సాధారణ వైద్యసేవలకు సంబంధించి జనరల్ ఫిజీషియన్ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైనవారికి మందులను కూడా ఉచితంగా అందిస్తామన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. చల్లా ప్రసాద్ మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని ఎమ్మెల్యే బడేటి చంటి సంకల్పించారని చెప్పారు. అలాగే ప్రతి



బుధవారం జనరల్ ఫిజీషియన్ల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి అవసరార్థులకు వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. అలాగే పవర్ పేట జాతర ముగింపు సందర్భంగా ఈ నెల 12వ తేదీన మహాఅన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని, దీనిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, వైద్య శిబిరానికి హాజరయ్యే ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, రెడ్డి నాగరాజు, గూడవల్లి వాసు, మంచెం మైబాబు,అమరావతి అశోక్, లంక రాజబాబు, కందుల రమేష్ పాల్గొన్నారు.

## కొత్తపేట ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్‌కు నూతన కమిటీని మంగళవారం రావులపాలెం సి.ఆర్.సిలో జరిగిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో నియోజకవర్గానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా దారపురెడ్డి సాయి (ఎన్ టీవీ) సలహాదారులుగా పెరవలి వెంకటేశ్వరరావు (జిల్లా వాణి ఛానల్), బండి దత్తు (ఆర్ టీవీ) ఎన్నిక కాగా, అధ్యక్షుడిగా దారపురెడ్డి సత్యనారాయణ (ఏబీఎన్), ఉపాధ్యక్షుడిగా రాయుడు దుర్గారావు (జయదేవ్)( బిగ్ టీవీ), కార్యదర్శిగా వరసాల శ్రీనివాస్ (ఏపీ లోకల్ టీవీ), కోశాధికారిగా దాసరి సత్తిబాబు (6 టీవీ), సంయుక్త కార్యదర్శిగా నామాడి శివాజీ (99 టీవీ) లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా జి.వి. రాజు (ఎస్ఎల్‌టీ ఛానల్), కె. ఆనంద్ (1 టీవీ), రవి ప్రదీప్ (ఐ న్యూస్ ఛానల్), ఇళ్ళ విక్రమరావు (మెగా 9 టీవీ), యు.వెంకటేశ్వరరావు (ఇండియా టుడే), వై. బంగార్రాజు (ఆంధ్ర న్యూస్ ఛానల్), బొరుసు సాయి (ఇమేజ్ న్యూస్ ఛానల్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, మీడియా గౌరవ పరిరక్షణ, ప్రజలకు నిజమైన సమాచారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు

# అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన





- కోటిపల్లి -ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి సాధనే లక్ష్యం
- రూ.2.08 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- పలు వార్డుల్లో మొక్కలు నాటిన మంత్రి సుభాష్
- మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.2 కోట్ల 8 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 28వ వార్డులో రూ.15.55 లక్షలతో సిమెంట్ రోడ్డు, 20వ వార్డులో కేఎస్ఆర్ నగర్‌లో రూ.9.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.12.50 లక్షలతో సీసీ డ్రైనేజీ, రూ.15 లక్షలతో ప్రధాన సీసీ రోడ్డు, 19వ వార్డు కమ్మవారి సావరంలో రూ.15 లక్షలతో సిమెంట్ రోడ్డు, 13 మరియు 16వ వార్డులు శ్రీరామ్ నగర్‌లో జీసస్ ప్రేయర్ హౌస్ పక్కన రూ.16.30 లక్షలతో సీసీ రోడ్డు, అదే ప్రాంతంలో రూ.11.45 లక్షలతో సిమెంట్ రోడ్డు, 11వ వార్డులో రూ.32.48 లక్షలతో సిమెంట్ రోడ్డు, 4వ వార్డులో పాత గీతా థియేటర్ వద్ద రూ.7.74 లక్షలు మరియు రూ.13.57 లక్షలతో సీసీ రోడ్లు, 23వ వార్డులో మోడ్రన్ కళాశాల రోడ్డుకు రూ.39.95 లక్షలతో సీసీ రోడ్డు, 28వ వార్డులో చింతపల్లి సూరన్న నగర్‌లో రూ.19 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. పలు వార్డుల్లో మొక్కలు నాటారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ ద్వారా మొత్తం 12 అభివృద్ధి పనులు పూర్తి కావడం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.130 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇటీవల ఆదివారం పేట వద్ద రూ.5 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్, విద్యుత్ ఆధునికీకరణ పనులు ప్రారంభించడం ద్వారా 15 గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. రానున్న పుష్కరాల దృష్ట్యా మరో రూ.130 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకుల్లో రామచంద్రపురం నియోజకవర్గానికి 11వ స్థానం దక్కడం గర్వకారణమని, ఈ విజయంలో కూటమి నాయకులు, అధికారులు, ప్రజల సహకారం అమూల్యమైందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కోటిపల్లి -ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి లక్ష్యంగా కృషి చేస్తానని మంత్రి సుభాష్ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, గరికపాటి సూర్యానారాయణ, కొమరిన వీర్రాజు, కవలనానాజీ, దంగేటి గౌరీ శంకర్, జాస్తి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి,నారపురెడ్డి బలరాం,గడి గోవిందు, అంకం శ్రీనివాస్, కొండేపూడి సురేష్, గుణ్ణం వినోద్, శ్రీహరి పంతులు, కొండ్రెడ్డి శీను, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కలిగించాలి



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

సమాజంలో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా చిన్నపిల్లల విషయంలో పాటించే జాగ్రత్తలు గురించి వారిని వారి తల్లి తండ్రులను మోటివేట్ చెయ్యాలని తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.హరికాగుప్తా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు స్థానిక పి.ఎచ్.సి లో అంగన్వాడీ, ఆశా, సచివాలయ పోలీస్ తదితర శాఖ ల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అవి జరుగుతున్నట్లు గమనిస్తే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి స్కూల్స్ లో అవగాహన కల్పించాలని తెలిపారు.

## బెస్ట్ స్టూడెంట్ అవార్డు అందుకున్న బాల ఇంద్రజాలికుడు రుషిత్



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన వండర్ కిడ్ బళ్ళ రుషిత్ అమెరికాకు చెందిన సిర్డ్స్ సంస్థ తిరుపతి నిర్వాహకుడు ఎమ్. హేమ శేఖర్ ఆధ్వర్యంలో తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బ్యాక్ టు స్కూల్ అనే కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఐఐటి ప్రొఫెసర్ టి నర్సింగరావు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ అనిమిని రవి నాయుడు చేతుల మీదుగా బెస్ట్ స్టూడెంట్ అవార్డు అందుకున్నాడు. అతి చిన్న వయసు లోనే మ్యాజిక్ రంగంలో ప్రపంచ రికార్డులను సృష్టించి తన మ్యాజిక్ కళ ద్వారా సమాజ చైతన్యాన్ని చేస్తున్నందుకు ఈ అవార్డును అందుకున్నట్లు రుషిత్ గురువు, తాత ఆయన డాక్టర్ శ్యామ్ జాదూగర్ తెలిపారు. ఈ సందర్భంగా రుషిత్‌ను పలువురు అభినందించారు.

## పల్లెల రూపురేఖలు మార్చడానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడేలా నిరంతర చర్యలు : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

కొత్తపేట మండలంలో రూ.3 కోట్ల 57 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, రూ.1 కోటి 80 లక్షలతో వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి, మొత్తం రూ. 5 కోట్ల 37 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్లెల రూపురేఖలు సమూలంగా మార్చడానికి, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడేలా నిరంతర చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. కొత్తపేట మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.5 కోట్ల 37 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపనలు నిర్వహించారు. ఇందులో రూ.3 కోట్ల 57 లక్షలతో సీసీ రహదారులు, డ్రెయిన్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు, రూ.1 కోట్ల 80 లక్షలతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్నెస్ సెంటర్ల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు. వాడపాలెంలో రూ.35 లక్షలతో ఆర్ అండ్ బి రహదారి, పలు సీసీ రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో వాడపాలెం పెదపేట వద్ద ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులు రూ.55 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తపేట శివారు బండారు పేటలో రూ.36 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్, తదితర ప్రాంతాల్లో ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులు రూ.42 లక్షలతో చేపట్టిన పలు సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మందపల్లిలో రూ.36 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. పలివెల గ్రామపంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో ఎమ్జీఎన్ ఆర్జీఎస్ నిధులు రూ.75 లక్షలతో చేపట్టిన పలు సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గంటి గ్రామపంచాయతీ పరిధిలో రూ.30 లక్షల ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి, రూ.36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఆవిడిలో రూ.50 లక్షల ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులతో చేపట్టిన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. బిల్లకుర్రులో రూ.70 ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులతో చేపట్టిన సిసి రహదారి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. వానపల్లిలో రూ.72 లక్షలతో నిర్మించనున్న 2 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ఆరోగ్య సేవలు చేరువవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

## పెట్రోల్ బంక్ మూత పడటానికి కారణం ఎన్డీఏ ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం లోని అన్నదేవరపేట సొసైటీ పెట్రోల్ బంక్ మూత పడటానికి కారణం ఎన్డీయే ప్రభుత్వ తప్పిదమే కానీ, వైకాపా ది కాదని సొసైటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ వైకాపా నాయకులు పోసిన శ్రీ కృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. ఇటీవల బంక్ ను పునః ప్రారంభించిన నేపథ్యం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గత వైకాపా ప్రభుత్వం పెట్రోల్ బంక్ ను నడపలేక మూత వేశారని పేర్కొంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, ఆన్నదేవరపేట సొసైటీ కి స్థిరాస్థులు కొనుగోలు చేసిన ఘనత కానీ, ఆర్థికంగా బలపడేందుకు సొసైటీ అద్వర్యం లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన ఘనత కానీ తమ వైఎస్సార్సీపీ ప్రభుత్వానిదేనని పోసిన పేర్కొన్నారు. బంక్ పునః ప్రారంభించిన సందర్భం లో కొవ్వూరు ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరైనది కాదని పోసిన అన్నారు. అన్నదేవరపేట సొసైటీ కి గ్రామం లోనే మల్టీ పర్పస్ గోడౌన్ సి.పి లాండ్ లో 40 లక్షలతో నిర్మించామని, వ్యాపార అభివృద్ధి లో భాగంగా పెట్రోల్ బంక్ కోసం 46 సెంట్లు భూమిని సొసైటీ తరపున 30 లక్షలు తో కొని, 50 లక్షలు తో పెట్రోల్ బంక్ చేపట్టామని గుర్తు చేశారు. ప్రభుత్వం మారే వరకు అధ్యక్షునిగా చేశానని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక స్పెషల్ ఆఫీసర్ పాలనలో బంక్ ను మూసి వేశారని, రిటైల్ లైసెన్స్ కోసం మూసి వేసి ఆ నేపన్ని తమ పార్టీకి రుద్దాలనుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బంక్ మూత వేసింది, తిరిగి ప్రారంభించింది ఎన్డీయే ప్రభుత్వమేనని తమ ప్రభుత్వం కాదని, సొసైటీ కి ఆస్థులను సమకూర్చింది మాత్రం తామే నని ఆయన తెలిపారు. కాగా బంక్ పునః ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు మూత వేసి ఉంచిన పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిపే రాజు, నూతంగి సురేష్, గర్భపు ఈశ్వరరావు, లాయర్ నంద తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ పోటీలకు సర్వం సిద్ధం!

గ్రౌండ్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని గొల్లవిల్లిలో ఫిబ్రవరి 15 నుండి 19 వరకు జరగనున్న "అరిగెల రంగయ్య వాలీబాల్ జాతీయ స్థాయి డే అండ్ నైట్ వాలీబాల్ పోటీల నిర్వహణలో భాగంగా గ్రౌండ్ పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. క్రీడలను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుండే ఎమ్మెల్యే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఏర్పాట్లు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉండాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ మెగా టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళకు ఆర్థిక సహాయం అందజేత

- స్కూల్ బస్సు ప్రమాద ఘటనలో జీవనాధారం కోల్పోయిన కిరాణా కొట్టు మహిళకు మంత్రి దుర్గేష్ రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం
- కళాశాల యాజమాన్యం ద్వారా రూ. లక్ష చెక్కు పంపిణీ.. పార్టీ తరపున మరో రూ. 50 వేలు ఇస్తామని హామీ
- ప్రమాదానికి గురైన కిరాణా కొట్టును పరిశీలించిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి - నిడదవోలు

నిడదవోలు పట్టణంలోని ఎఫ్.సి.ఐ గోడౌన్ వద్ద జరిగిన ప్రమాదంలో జీవనాధారం కోల్పోయిన పేద మహిళకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ కొండంత అండగా నిలిచారు. సోమవారం సాయంత్రం ఎస్.ఎఫ్.ఎస్ జూనియర్ కాలేజీ బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోయి స్థానిక కిరాణా కొట్టులోకి దూసుకెళ్లిన ఘటనపై మంత్రి దుర్గేష్ తక్షణమే స్పందించారు. మంగళవారం ప్రమాదం జరిగిన స్థలాన్ని మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించి బాధితురాలిని పరామర్శించారు. డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ, మహిళ ఉపాధి దెబ్బతిన్నందుకు మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి దుర్గేష్ ఆదేశాల మేరకు కాలేజీ యాజమాన్యం స్పందించి బాధితురాలికి రూ. 1,00,000 విలువైన చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేసింది. దీనికి అదనంగా పార్టీ తరపున మరో రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విద్యాసంస్థలు తమ వాహనాల ఫిట్‌నెస్ మరియు నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మరియు ప్రజల భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోగా మంత్రి దుర్గేష్ ఆదేశాలతో అధికారులు యుద్ధప్రతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించారు. దీనిపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని గుర్తించి వెంటనే స్పందించినందుకు సదరు కిరాణా కొట్టు మహిళ మంత్రి దుర్గేష్‌కు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## సమాజ పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కలిగించాలి



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

సమాజంలో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా చిన్నపిల్లల విషయంలో పాటించే జాగ్రత్తలు గురించి వారిని వారి తల్లి తండ్రులను మోటివేట్ చెయ్యాలని తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.హరికాగుప్తా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు స్థానిక పి.ఎచ్.సి లో అంగన్వాడీ, ఆశా, సచివాలయ పోలీస్ తదితర శాఖ ల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అవి జరుగుతున్నట్లు గమనిస్తే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి స్కూల్స్ లో అవగాహన కల్పించాలని తెలిపారు.


## ఎటపాక సిఐ కు శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

శబరి గోదావరి సంఘమతీరమున ఒడ్డిగూడెం గ్రామంలో వెలసియున్న శ్రీ సతి పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి ఆలయం వద్ద జరగనున్న శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా మంగళవారం ఆలయ చైర్మన్ బుర్ర ఆదినారాయణ టిడిపి మండల అధ్యక్షుడు బుర్ర నరేష్ కుమార్ రంపచోడవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దు ఎటపాక సిఐ కన్నప్పరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించి, తప్పనిసరిగా ఈ శివరాత్రి ఉత్సవానికి రావాలని కోరారు. అలాగే తమ పోలీసు సిబ్బంది కూడా ఈ ఉత్సవాలలో పాల్గొని ఆ హరహర మహాదేవుని కృపకు పాత్రలు కావాలని కోరారు.

# నిడదవోలు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

- విజ్జేశ్వరంలో విస్తృతంగా పర్యటించి పల్లె పండుగ ద్వారా నిర్మిస్తోన్న రోడ్లు, డ్రెయిన్లు సహా పలు అభివృద్ధి పనుల పరిశీలన
- 18 నెలల కాలంలో విజ్జేశ్వరం గ్రామంలో రూ. 60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడి
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తడంపై ఆనందం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి - నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విజ్జేశ్వరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి, అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని వీధివీధిన పర్యటించిన మంత్రి దుర్గేష్ కి ప్రజలు ఘనస్వాగతం పలికారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న డొంక రోడ్లను నిర్మించి తమ కలను నిజం చేసినందుకు గ్రామస్థులు మంత్రి దుర్గేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి దుర్గేష్ స్వయంగా డొంక రోడ్లపై కాలినడకన పర్యటించి, పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటించి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ పరిపాలన, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో విజ్జేశ్వరంలో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. స్థానికంగా పల్లె పండుగ 1.0 కింద రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు, రూ. 25 లక్షలతో డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఎస్సీ కాలనీలో రూ. 14 లక్షలు, బీసీ కాలనీలో రూ. 6 లక్షలతో సీసీ రోడ్ల పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. గడిచిన 18 నెలల్లోనే రూ. 60 లక్షలకు పైగా వ్యయంతో విజ్జేశ్వరంలో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. 2019-24 మధ్య కాలంలో గత ప్రభుత్వం రోడ్ల మీద తట్టెడు మట్టి కూడా వేయలేదని మంత్రి దుర్గేష్ విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం నాడు ఇచ్చిన మాట ప్రకారం నిడదవోలు నియోజకవర్గానికి శాస్కి స్కీమ్ కింద రూ. 29 కోట్లు, ఆర్ అండ్ బీ ద్వారా రూ. 31 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల చీకటి పాలనను వీడి, కూటమి ప్రభుత్వంలో నిడదవోలు వెలుగులు చూస్తోందన్నారు. దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న డొంక రోడ్లను పూర్తి చేసి ప్రజల కలను నిజం చేయడం ఎంతో తృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మెప్పు పొందుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో స్థానిక కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

బాల్య వివాహ రహితంగా అనంతపురం జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లో ఐసీడీఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 'బాల్య వివాహ విముక్త భారత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల పాటు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు నిర్వహిస్తే ఎదురయ్యే చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ అరుణ కుమారి, జిల్లా బాలల పరిరక్షణాధికారి ఆర్.మంజునాథ, డీఆర్డీఏ పీడీ శైలజ, ఓఎసి శాంతమ్మ, డివియాక్ట్ ఉమా, నర్మదా ఆర్డిటి ఆదినారాయణ, భానుజ, అలాగే డీసీపీయూ నుంచి సమీర్, వసంతలక్ష్మి, కమలాక్షి, వెంకట్, చైల్డ్ హెల్ప్‌లైన్ ఇర్ఫాన్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన నివాసాన్ని పరిశీలించిన హరీష్ బాబు

**అగ్ని ప్రమాద బాధితురాలికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం -- హరీష్ బాబు**



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని తిక్క స్వామి నగర్‌కు చెందిన తాడిపత్రి వెంకటలక్ష్మి నివాసం ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న ఫర్నిచర్, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయి సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు బాధితురాలు వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు తక్షణమే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం అందించి, ధర్మవరం ఎమ్మార్వో సురేష్, విద్యుత్ శాఖ ఏ.డి. నరసింహారెడ్డి లతో కలిసి ఘటనపై సమగ్రంగా పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాల్సిన అవసరాన్ని గుర్తించిన హరీష్ బాబు, వెంకటలక్ష్మికి 25 కిలోల బియ్యం, కంది పప్పు, నిత్యావసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అలాగే ఈ ఘటనను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. ప్రజల కష్టాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివానగర్ సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు రవీంద్ర, నరేష్, శంకర్, శిన, తులసి దాస్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల సముదాయ నిర్మాణానికి సహకరించండి

**-జిల్లా న్యాయమూర్తికి విన్నవించిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం న్యాయ సముదాయంలో నూతన భవనాల నిర్మాణాలకు సహకరించాలని మంగళవారం బార్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా న్యాయమూర్తి ఈ. భీమారావును కలిసి విన్నవించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్పు ఆధ్వర్యంలో న్యాయవాదులు శివశంకర్, కృష్ణమూర్తిలు జిల్లా న్యాయమూర్తిని కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం న్యాయ సముదారంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రధానంగా ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టును భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనికి తోడు ఎన్నో ఏళ్ల తరబడి పాతబడిన భవన సముదాయాన్ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలి విన్నవించినట్లు తెలిపారు. అంతేకాకుండా కక్షిదారులు, న్యాయవాదులు ఉండడానికి కూడా వీలు లేకుండా ఉన్నటువంటి భవన సముదాయ స్థానంలో నూతన సముదాయం నిర్మించేందుకు ఉన్నత న్యాయాధికారులకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా న్యాయమూర్తికి విన్నవించిపట్లు చెప్పారు. ఆయా సమస్యలపై జిల్లా న్యాయమూర్తి ఈ. భీమారావు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా దీర్ఘకాలికంగా మరుగుదొడ్లు లేక కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించడం పట్ల జిల్లా న్యాయమూర్తికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప వివరించారు. ఇటీవలే మరుగుదొడ్ల సముదాయాన్ని ప్రారంభించడం జరిగిందని, వీటి నిర్మాణం కోసం సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వివరించారు.



# తోలుబొమ్మలాట కళాకారుల సమస్యలను పరిష్కరించండి

**ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు కళాకారుల వినతి - ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని శ్రీరామ్ హామీ**



ప్రజా భూమి, ధర్మవరం

తోలుబొమ్మలాటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కళాకారులు విన్నవించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో తోలుబొమ్మలాట కళాకారులు టిడిపి నాయకులతో కలిసి పరిటాల శ్రీరామ్ ను కలిశారు. కండేగంగాదర్, సిండే శ్రీనివాసులు, కండే రామాంజినేయులు, తులసీరావులు 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు, ,చీమల రామాంజి, చీమల సూరిలతో పాటు శ్రీరామ్ ను కలిసి సమస్యలను వివరించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోలు బొమ్మలాట కళాకారులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా తోలుబొమ్మలాట కళకు గుర్తింపు ఉందని.. ఆ కళను నమ్ముకొని అనేక మంది జీవిస్తున్నారన్నారు. అయితే కళాకారుల కుటుంబాలవారు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తోలుబొమ్మలాట వాళ్లకు గతంలో కులం గుర్తింపు లేక ఏ విధమైన జాబితాలో లేక కుల ధ్రువీకరణ పత్రాలు లేక అనేక సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. 2008సం నుండి 16సం వత్సరాల పాటు నిర్విరామంగా కృషిచేశామని 2023 మే 20వతేదీన గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబరు 08 సీరియల్ నెంబర్ 25గా పరిగణిస్తూ తోలుబొమ్మలాట కళాకారులకు బీసీ(బీ) గా గుర్తిస్తూ వెనుకబడిన జాబితాలోకి చేర్చిందన్నారు. అయితే తెలంగాణ తోలుబొమ్మలాట కళాకారులకు 2020 లో బీసీ(ఏ)గా జాబితాలో చేర్చిందన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటి రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ అంబటి శంకరనారాయణకు తెలియజేశామన్నారు. మన రాష్ట్రంలో కూడా తోలుబొమ్మలాట కళాకారులను తెలంగాణలో మాదిరిగా బీసీ(బీ) జాబితాలో ఉన్న మమ్మల్ని బీసీ(ఏ)లోకి మార్చేవిధంగా చూడాలన్నారు. సంచార జాతులలో భాగమైన మమ్మల్ని మోస్ట్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పరిటాల శ్రీరామ్ ను కోరారు. కళాకారుల సమస్యల పరిష్కరించడంతోపాటు తోలు బొమ్మలాట శిక్షణ కేంద్రాలను ప్రభుత్వ సహకారంతో నిష్ణాతులైన కళాకారులను నియమించి వారికి నెల వారి వేతనాలు ఇప్పించాలని కోరారు. తోలుబొమ్మలాట కళాకారుల పిల్లలచే శిక్షణతీసుకొనే పిల్లలకు స్టైఫండ్ రూపంలో ఉపాది కల్పించి శిక్షణ శిబిరాలను నిర్వహించుకొనేందుకు ఆయా ప్రాంతాలలో కళామందిరాలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా తోలుబొమ్మలాట అంతరించపోకుండా ఉంటుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల్లో ఉచితంగా కళాకారులకు కళా ప్రదర్శనలు ప్రదర్శించే అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిటాల శ్రీరామ ను కోరారు. అదేవిధంగా తోలుబొమ్మలాట కళాకారులకు రూ.10వేలు పింఛన్ ఇప్పించి అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కళాకారులు కోరారు. దీనిపై పరిటాల శ్రీరామ్ స్పందిస్తూ కచ్చితంగా తోలుబొమ్మల కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కళ ద్వారా ఇప్పటికే జాతీయ స్థాయిలో ధర్మవరం కు గుర్తింపు వచ్చింది అన్నారు. తోలుబొమ్మలాట అన్నది అంతరించిపోకుండా కళాకారులు చేస్తున్న కృషి ఎనలేనిదని వారికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# దేశవ్యాప్త సమ్మెకు అందరూ సహకరించాలి

**-సమ్మె విజయవంతం కోసం బైక్ ర్యాలీ -జెండా ఊపి ప్రారంభించిన సీఐటీయూ నాయకులు**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు అందరూ సహకరించాలని సిఐటియూ నాయకులు కోరారు. సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సిఐటియూ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని స్థానిక ఇందిరా గాంధీ సర్కిల్‌లో సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం శ్రీనివాసులుతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం 140 కోట్లు మంది ప్రజలలో భాగంగా 80 కోట్ల మంది కష్టజీవులను 2% మంది కార్పొరేట్ల ప్రయోజనాల కోసం బానిసలుగా మార్చడంలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వీటి ప్లేసులో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విషయమై కేంద్ర కార్మిక సంఘాలు ఖండిస్తూ దేశవ్యాప్తంగా అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలు 2020 నుండి ఇప్పటి వరకు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 12న దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్మిక సంఘాల పిలుపుకు దేశంలో ఉన్న రైతు సంఘం వ్యవసాయ, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులకు ఎలాంటి హక్కులు ఉండవని, అయితే కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ ప్రయోజనం కోసం పార్లమెంట్ లో చట్టాలు చేసిన ప్రతిసారి పచ్చి అబద్దాలు చెబుతూ ఇది పేద ప్రజలు, కార్మికులు, రైతులకు అనుకూలంగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేయడం కేంద్ర బిజెపి ప్రభుత్వానికి అలవాటైపోయిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది కార్మిక వర్గం పెరిగిన ధరలతో ఒక వైపున నానా ఇబ్బందులు పడుతుంటే మరోపక్క జీతాలు పెరగకపోవడంతో ఉద్యోగ వర్గాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో మోడీ ప్రభుత్వం ఈ చట్టాలు చేయడం క్రూరత్వానికి పాలనకు నిదర్శనంగా నిలుస్తోందని దుయ్యబట్టారు. వెంటనే ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, బ్రిటిష్ కాలంలో కార్మిక నాయకులు ప్రాణత్యాగంతో వచ్చిన 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహామూర్తి, కోశాధికారి మల్లయ్య, ఐద్వా నాయకురాలు జ్యోతమ్మ, ఉపాధ్యక్షులు బాలాజీ, మంజు, కిరణ్, రామాంజనప్ప, సహాయ కార్యదర్శి చంద్ర, వినోద్, చంద్రశేఖర్, పెద్దరాజు, కిరణ్ కుమార్, కెవిపిఎస్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించండి

**సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, (బికేయంయు ) ఆధ్వర్యంలో పుట్లూరు మండల ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా!**






ప్రజాభూమి, పుట్లూరు

ఆంధ్రప్రదేశ్ శివ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.శ్రీపెద్దయ్య మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చింది అన్నారు. ఈ పథకానికి 'వి బి జీ రాంజీ' అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యం, ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటు పడుతుంది. రాష్ట్రంలో ఉన్న అధికార పక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. మండల సూపర్డెంట్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, జపెద్దిరాజు, బాలు,, డి హెచ్ పి ఎస్ మం" అధ్యక్షులు, పెద్దన్న, చేతివృత్తిదారుల సమైక్య, మం" అధ్యక్షులు, సి, ఓబుళపతి, దేవరాజు, నడిపి, నారాయణ, రాజు, బాల రంగప్ప,డ్రైవర్, ఓబులేసు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 12న లేబర్ కోడ్స్ రద్దుకై దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం ..



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం, సిఐటియు, చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెలలో 12న లేబర్ కోర్సు రద్దుకై దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్న పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్హెచ్.బాషా, రైతు సంఘం మండల కార్యదర్శి శేషంపల్లి మారుతి మాట్లాడుతూ.. కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలని తెలిపారు. కొత్త ఉపాధి చట్టం వి బి జి రాంజీ రద్దు చేయాలని, ఉపాధి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి, రోజుకు 600 వేతనం ఇవ్వాలి, కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ 20.000/- పంట రుణాలు ఇవ్వాలి అని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు.అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, వివోఏ, ఆర్పి సమగ్ర శిక్ష నేషనల్ హెల్త్ స్కీమ్ వర్కులను ప్రభుత్వ రంగ ఉద్యోగులుగా గుర్తించాలని, బిల్డింగు, ముఠా, ఆటో, గిగ్ వర్క్స్, మొదలైన అసంఘటితరంగ కార్మికులకు, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ తదితర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలిపారు. ఇతరత్రా డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.వి. రమణ, ఆదినారాయణ, ఖాదర్ భాష, గుంపు హరి, ఎస్. రఫీ, రైతు సంఘం నాయకులు , నరసింహారెడ్డి, మహబూబ్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మమ్మ మాంబ మహాశివ రాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి, ఎన్ పి కుంట

శివరాత్రి జాగరణ సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను వద్ద నిర్వహిస్తున్న తిమ్మమామ్మ ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మమాంబ గ్రామ మహోత్సవాలను ఎన్నడు లేని విధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తాం, ఈశా ఫౌండేషన్ సద్గురు వారి అధ్వర్యంలో భక్తి సంస్కృతిక కార్యక్రమాలు ఈనెల 14,15,16, తేదీలలో 3 రోజులు పాటు ఉత్సవాలను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించి, తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రాన్ని పెద్ద స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం, ఇక్కడకి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పై ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించి దగ్గర ఉండి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా దిగ్విజయంగా ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు, కమిటీ సభ్యులకు తెలిపారు అదేవిధంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. తిమ్మమాంబ ఉత్సవాలలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తిమ్మమ్మ మర్రిమాను మహా శివరాత్రి ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని శివానుగ్రహం పొందాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ఎంపీడీవో పార్థసారథి ఇ ఓ ఆర్ డి మాధవరెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బండలాగుడు పోటీలు

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకుని, లింగాల మండలం దొండ్లవాగు గ్రామం డి ఎస్ ఆర్ వేర్ హౌస్ సమీపంలో లింగాల మండల టిడిపి ఇన్చార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు అట్టహాసంగా నిర్వహించా రు. ఈ బండలాగుడు పోటీలను మంగళవారం పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)ముఖ్య అతిథిగా హాజరయి బండలాగుడు పోటీలను సోగ కట్టిన ఎద్దులను రుమాలు చుట్టి చర్నాకోలు చేతపట్టి ఎద్దులను తొలి ప్రారంభించారు. మార్కెట్ చైర్మన్ ఈ ఎద్దుల పోటీలకు 13 జతల ఎద్దులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు జాతి ఎద్దులు ఈ పోటీలలో పాల్గొన్నాయి.ఈ ఎద్దులు బండలాగు డు పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగమల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న నాగమల్లేశ్వర స్వామి దేవస్థానంలో పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదిన పురస్కరించుకొని అంబకపల్లి మున య్య, బ్రహ్మయ్య, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి,బిటెక్ రవి పేరు మీద అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా మునయ్య మాట్లాడుతూ బీటెక్ రవి ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి పల్లె టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ఎం.ఎల్.ఏ వ్యాఖ్యల పట్ల కొమరా ఆశ్చర్యం



ప్రజాభూమి, సిద్దవటం;
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుడైన వైఎస్ఆర్సిపి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి 14 నుండి 2019 వరకు తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడాన్ని ఆ వెంకటేశ్వర స్వామి కూడా క్షమించడు, అని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య నేడు విలేకరులతో అన్నారు. వైయస్సార్ ప్రభుత్వ హయంలో పామ్ ఆయిల్ లో రసాయన లు కల్తీ చేసి తిరుమల లడ్డు తయారు చేసిన విషయాన్ని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రచార మాధ్యమాల్లో మార్మోగిపోయిన కూడా జగన్ రెడ్డి ప్రభుత్వ తప్పిదాన్ని ఇంకా మభ్యపరచాలని చూడ్డం చాలా, ఆశ్చర్యకరం మరియు విడ్డూరమని ఆయన అన్నారు . తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి ప్రతి ఏడాది కాలినడకన వందలాది మంది భక్తులతో పాదయాత్రగా నడిచి వెళ్లే రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఈరోజు వైవి సుబ్బారెడ్డి హయంలో జరిగిన ఘోర తప్పిదాన్ని ఆ స్వామి భక్తుడైన ఎమ్మెల్యే ఒప్పుకోకపోవడం చాలా ఆశ్చర్యకరమైన విషయమని నరసయ్య అన్నారు. భారతదేశంలోని కోట్లాదిమంది హైందవుల విశ్వాసాన్ని అతి దారుణంగా దెబ్బతీసి తిరుమల పవిత్రతకు తీరని మచ్చ తెచ్చి సుమారు 20 కోట్ల తిరుమల లడ్డూలను తయారు చేయించిన అసమర్థ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని వెంటనే సిబిఐ సిట్ ముద్దాయిగా చేర్పించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 14 నుండి 19 వరకు ఉన్న టిడిపి ప్రభుత్వం హయాంలో కూడా లడ్డులో కల్తీ జరిగిందని ఆకే పాటి చెప్పడం ప్రజలు విశ్వసించరని ఆయన అన్నారు. టిటిడి చైర్మన్ గా వైవి సుబ్బారెడ్డి చేసిన ఘోరమైన తప్పిదాన్ని హిందూ సమాజం మొత్తం అసహ్యించుకుంటుందని ఆయన చెప్పారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ కేసులో సంబంధం ఉన్నవారికి ఆ దేవదేవుడు కచ్చితంగా రాబోయే రోజుల్లో శిక్ష విధిస్తాడని కొమరా వెంకట నరసయ్య జోష్యం చెప్పారు.

# ఘనంగా బీటెక్ రవి జన్మదిన వేడుకలు

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన -రక్తదానంలో పాల్గొన్న యువకులు




ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి) పుట్టినరోజు వేడుకలను కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారుఈ సందర్భంగా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు బీటెక్ రవి, ఆయన సతీమణి జడ్పిటిసి లతారెడ్డి లు పాల్గొని విజయ్ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి



మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సాధారణంగా పుట్టినరోజు సందర్భంగా ఎక్కువ రాజకీయాలు మాట్లాడకూడ దు, కానీ ఒకే ఒక్క మాట చెప్పాలనుకుంటున్నాను ఆయన అన్నారు.?ఈ బీటెక్ రవి పుట్టినరోజును మీరు నిజమైన పుట్టినరోజుగా జరపాలి అనుకుంటే అది మనం ఖచ్చితంగా పులివెందుల మున్సిపాలిటీని, వేంపల్లి పంచాయతీని, మిగిలిన స్థానిక సంస్థలను గెలిచిన తర్వాతే జరగాలి అన్నా రు. ఆ రోజే నా నిజమైన పుట్టినరోజు అన్నారు. వచ్చే ఏడాది మీ అందరి సమక్షంలో పులివెందుల మున్సిపాలిటీలో, స్థానిక సంస్థల్లో, మేజర్ పంచాయతీ అయిన వేంపల్లిలో మన జెండా ఎగురవేసిన తర్వాతే ఇంతకంటే ఘనంగా, భారీగా జన్మదిన వేడుకలు జరుపుకుందాం అన్నారు. దీని కోసం మనమందరం అహర్నిశలు కష్టపడి పని చేయాలని మీ అందరినీ కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన విజయ్ కి, పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు కుంటున్నా అన్నారు. అంతకుముందుగా విజయ్ కుమార్ రెడ్డి బాణా సంచాలు పేలుస్తూ, పూలహా రాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం విజయ్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్లి రక్తదానం చేసే వారిని పలకరించా రు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, తూగుట్ల సిద్ధారెడ్డి,బ్రాహ్మణపల్లె వెంకటరామి రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీటెక్ రవి

## - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి



ప్రజాభూమి, వేంపల్లె
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి కార్యకర్తకు సమాన గౌరవం ఇచ్చే నాయకుడిగా పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రత్యేక గుర్తింపు పొందారని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి అన్నారు. మంగళవారం టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పుట్టినరోజు సందర్భంగా పులివెందులలోని టిడిపి కార్యాలయంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ, పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి బీటెక్ రవి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో బీటెక్ రవి పుట్టిన రోజు వేడుకలు

## - టిడిపి యువనేత సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పుట్టిన రోజు సందర్భంగా స్థానిక రాజీవ్ నగర్ కాలనీ లోని అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి కుమారుడు టిడిపి మండల యువనేత సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు అల్పాహారం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీటెక్ రవి ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వెంకటేష్, హరికుమార్ రెడ్డి, అశోక్, సురేష్, గంగాధర్, దేవస్థానం సభ్యుడు రామాంజనేయులు, బాబు, గణేష్, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ వార్షికోత్సవ పూజలో పాల్గొన్న కుప్పాల



ప్రజాభూమి, సిద్ధవటం:
మండలంలోని బొగ్గుడి వారి పల్లి పంచాయతీ కడప చెన్నై జాతీయ రహదారి సమీపాన ఆకురో పల్లి ఎస్సీ కాలనీ నందు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల ప్రతిష్ఠ జరిగి ఏడాది అయిన సందర్భంగా తొలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంగళవారం స్వామివారికి జలాభిషేకం పంచామృత అభిషేకం, ఆలయ శిఖర ఆరాధన గణపతి పూజ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో టిడిపి నాయకుడు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ పునాదివేసిన గ్రామంలో శ్రీరాముని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా వుందని ప్రతి ఒక్కరికి భగవంతుని అనుగ్రహం ప్రసాదించి వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సకల దేవతల అనుగ్రహంతో గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని ఆకురోపల్లె ఎస్సీ కాలనీలో త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడతామని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటామని అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువయ్యే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు మీరు చూపించిన ఆప్యాయత ఎప్పటికీ మనవలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రవిచంద్ర, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల టౌన్
వైఎస్ షర్మిల రెడ్డి ఈనెల 14వ తేదీ చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి అన్నారు.మంగళవా రం వేముల మండలం చాగలేరు,గొల్లగూడూరు గ్రామము లలోని ఉపాధీహామీ కార్మికులను వేముల మండలం అద్యక్షులు వెంకటేష్ బాబు, పులివెందుల నియోజకవర్గ కిసాన్ సెల్ అద్యక్షులు బద్రీనాథ్,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాబు, జిల్లా కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, నాయకులు సాయి,సంజయ్,ప్రమోద్ లతో కలిసి వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మహాత్మ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రతో ఉన్నదని తెలిపారు.పేదల ఉపాధి పై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని,ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు గ్రామ గ్రామం లో ఉద్యమ రూపంలో పోరాటం చేయాలని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర చేపడుతున్న ట్లు ఆయన తెలిపారు .కావున ఉపాధీ హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని ఉపాధీహామీ కార్మికులను ఆయన కోరారు.

# 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం వాల్ పోస్టర్లు ఆవిష్కరణ ఏఐటీయూసీ

## -అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఏఐటీయూసీ డిమాండ్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
2026 ఫిబ్రవరి 12న లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పోరుమామిళ్ల ఏఐటీయూసీ నాయకులు వాల్ పోస్టర్లు విడుదల చేసి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫాలు ఆర్టీసీ బస్టాండ్ ఆటో, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు.అలాగే కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కడప, విశాఖఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలని, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ఆర్పీలు తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ శ్రీఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. హమాలి , ఆటో, బిల్డింగ్, తోపుడు బండ్లు, స్వచ్ఛభారత్, వెలుగులో పని చేస్తున్న, విద్యుత్తు,విత్తనాల సవరణ బిల్లులను రద్దు చేయాలని, రైతుకు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో చేసిన మార్పులను రద్దు చేసి గ్రామీణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలని, సంవత్సరానికి 200 రోజులు పనికల్పించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైమ్‌స్కేల్ తదితర ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమ్మెను విజయవంతం చేయడానికి కార్మికులు,రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి కేశవ, మండల అధ్యక్షులు పీరయ్య, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, నరసింహులు, చంద్ర, సుబ్బు, ప్రభాకర్, ఖాసీం, పుష్పరాజు, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో ఆరోగ్య సూత్రాల మీద చేర్చ

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే నాగరాజు



ప్రజా భూమి, కడప సిటీ :
కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో జిల్లావైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో పి. హెచ్.సి. యూ.పీ.హెచ్.సి.లలో పనిచేస్తున్న సూపర్వై జర్స డి.ఇ.ఓ.లకు జిల్లా వైద్య ఆరో గ్యశాఖ కార్యాలయంలోని కా న్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య సూత్రా ల మీద డాక్టర్ కె. నాగరాజు డి.ఎం. హెచ్.ఓ.రివ్యూ చేయు డం జరిగినది. పి.హెచ్.సి.సి బ్బంది సమయపాలన పాటిం చాలని, టీనేజ్ ప్రెగ్నెన్సీ, లేట్ మ్యారేజెస్ మీద అవగాహన కలిగించి మెరుగైన సూచనలు అందించి, మోర్టలిటీ లేకుండా చేయాలని, ఈ.హెచ్.ఆర్.,ఆర్ .సి.హెచ్. కి 100% ఆభా ఐడి క్రియేట్ చేయాలని, స్కూల్స్ లోకూడా ఆభా ఐడి క్రియేట్ చేయాలని,ఎన్.సి.డి. స్క్రీనిశీ గ్ రెగ్యులర్గా నమోదు చేయా లిని,ప్రభుత్వ ఆసుపత్రిలో ప్ర సవాలు ఎక్కువగా జరిగేలా చూడాలని సూపర్వైజర్స్ కి తెలియజేశారు.ఈ కార్యక్రమం లోఆర్.బి.ఎస్.కే.ప్రో గ్రామ్ ఆ ఫీసర్ డాక్టర్.అరిపుల్ల,ఎన్.హె చ్.ఎం. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్,హెచ్.ఈ.ఈ.ఓ.డి రమ ణమ్మ,డిప్యూటీ డెమో ఆర్.ప్ర సన్న లత,నా.నా.రమేష్ రెడ్డి,నా రాయణ,సూపర్వైజర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవరం-1లో 50 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు




ప్రజాభూమి, సిద్దవటం:
మండలంలోని మాధవరం-1 గ్రామంలో పాత పంచా యతీ కార్యాలయ భవనంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అక్షర దృష్టి ఛారిటబుల్ ట్రస్ట్ మరియు కడపలోని మా ఐ కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, ఫాకో మరియు గ్లకోమా సర్జన్ డాక్టర్ దినేష్, డాక్టర్ యు. సింధు భార్గవి తమ బృందంతో కలిసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా కంటి శుక్లాలు (క్యాటరాక్ట్), కంటిపై మాంసం పెరగడం (స్టెరిజియమ్) మరియు కంటి నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి తగిన చికిత్సలు మరియు సూచనలు అందించారు. సుమారు 40 నుండి 50 మంది గ్రామస్తులు ఈ శిబిరాన్ని సందర్శించి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించిన పేద రోగులకు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసిన వైద్యులకు చికిత్స తీసుకున్న పలువురు నిర్వాహకులకు మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీటెక్ రవి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి వేగవంతం

## - జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ (బీటెక్ రవి) నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యా--వైద్య రంగాల అభివృద్ధిపై బీటెక్ రవి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. అదనంగా యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత వంటి అంశాల్లో బీటెక్ రవి తీసుకుంటున్న చర్యలు ప్రజల నుంచి మంచి స్పందన పొందుతున్నాయని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తను సమానంగా గౌరవించే నాయకుడిగా బీటెక్ రవి ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సర్పంచుల సంఘం తాలూకా అధ్యక్షుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా కడప - చెన్నై జాతీయ రహదారి

## గుంతలమయంతో వాహనదారుల అవస్థలు



ప్రజాభూమి, సిద్ధవటం:
కడప జిల్లాలోని సిద్ధవటం మండల పరిధిలో గల కడప - చెన్నై జాతీయ రహదారి ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తోంది. ముఖ్యంగా సిద్ధవటం మండలం జె.ఎం.జె మహిళా కళాశాల నుండి భాకరాపేట, మాధవరం మరియు సమీప ప్రాంతాల వరకు రహదారి పొడవునా భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై ఏర్పడిన లోతైన గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు తరచూ అదుపు తప్పి పడిపోతున్నారు. ఇటీవల సిద్ధవటం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అంతేకాకుండా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని డ్రైవర్లు చెపుతున్నారు. భారీ లోడ్లతో వెళ్లే లారీలు, బస్సులు ఈ గుంతల వల్ల నెమ్మదిగా వెళ్లవలసొస్తుందని, దీనివల్ల ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయన్నారు. జాతీయ రహదారి కావడంతో నిరంతరం రద్దీగా ఉండే ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు కూడా చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దయచేసి సంబంధిత అధికారులు మండలంలోని ఈ కీలక ప్రాంతాల్లో తక్షణమే గుంతలను పూడ్చి, ప్రయాణికులకు రక్షణ కల్పించాలని వాహనదారులు మరియు స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# నాయుడుపేట లో ఘనంగా 'డే విత్ తుడా చైర్మన్' కార్యక్రమం

## పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి - సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి ,సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో మంగళవారం 'డే విత్ తుడా చైర్మన్' కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో కూటమి ప్రభుత్వం నాయకులు, అధికారులతో కలసి పర్యటించారు. ఈ



సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తుడా పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో భాగంగా, అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపాలన్నారు. తుడా నిధులతో చేపట్టవలసిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మరియు పార్కుల అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే విజయశ్రీ తో కలిసి అధికారులు క్షేత్రస్థాయిలో పదులు పూర్తి చేయాలని సూచించారు.స్థానికులు తెలిపిన ఓపెన్ స్పేస్ ఆక్రమణలు మరియు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్, తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంతో'డే విత్ తుడా చైర్మన్' ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, మేమే మీ వద్దకు వస్తున్నామన్నారు..నాయుడుపేట పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేస్తాం." అని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తుడా అందిస్తున్న సహకారం అభినందనీయం అన్నారు.. చైర్మన్ దివాకర్ రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి సమస్యలను పరిశీలించడం వల్ల పనుల్లో వేగం పెరుగుతుంది. నాయుడుపేట ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పథకాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వముకే సాధ్యమన్నారు .ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేద కుటుంబాలను ఆదుకుంటున్నాం - ఎమ్మెల్యే పులివర్తి నాని

## బాధితులకు రూ45 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్



చంద్రగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలలో అనారోగ్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులుపడి ఆర్థికంగా చితికిన కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాల పర్యటన సందర్భంగా బాధితులు తమ సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నానికి చెప్పుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని బాధితుల దరఖాస్తులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిగా నియోజకవర్గంలోని బాధితులకు రూ. 45 లక్షల రూపాయలు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, అలిమినేని మధు నాయుడు, సి జనార్దన్ చౌదరి, కే నరసింహారెడ్డి, రెడ్డప్ప నాయుడు, మురళీమోహన్ నాయుడు, సాయి రెడ్డి, ఢిల్లీ నాథ్ రెడ్డి, దశరథ నాయుడు, రావిళ్ళ గిరినాయుడు, వివిధ మండలాల నాయకులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన మంగళవారం ఉదయం 8 గంటలకు అనంతతేజోమూర్తి అయిన శ్రీనివాసుడు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా



జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**సింహ వాహనం -- ధైర్య సిద్ధి:** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయ స్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు చెబుతున్నారు. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, విజివో గిరిధర్, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, కంకణ భట్టార్ బాలాజి రంగాచార్యులు, అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింహ వాహనసేవలో ఆకట్టుకున్న చండ మేళం..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సింహ వాహనసేవలో చండ మేళం, కోలాటాల కళా ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ



ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.

చండమేళం..: కర్ణాటక రాష్ట్రం ఉడిపికి చెందిన స్వామి కొరగజ కళా సమితి శ్రీ శ్రీకర్ బృందం చండమేళం (కేరళ డ్రమ్స్) వాయిస్తున్నారు. కేరళ డ్రమ్స్ బృందంలో మొత్తం 10 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేస్తారు. వీరు గత 8 సంవత్సరాలుగా టీటీడీ అనుబంధ ఆలయాలలో జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొంటున్నారు.

కోలాటాల ప్రదర్శన.. : అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రం సూర్యపేటకు చెందిన హరే శ్రీనివాస కోలాట భజన బృందంలోని 16 మంది, పశ్చిమ గోదావరి జిల్లా క్రిష్ణయ్యపాళ్యంకు చెందిన శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ ప్రసన్న వేంకటేశ్వర శ్రీ సత్యక్రిష్ణ భజన మండలికి చెందిన 100 మంది, తాడేపల్లి గూడెంకు చెందిన 15 మంది, తిరుపతికి చెందిన కళా బృందాలు కోలాటం నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# మదన్ మోహన్ రావు టీటీడీకి రూ.30 లక్షలు విరాళం

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుమల)



హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ సాఫ్ట్ వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్ మోహన్ రావు మంగళవారం టీటీడీకి రూ.30 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. సదరు విరాళాన్ని శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు, ఇతర ట్రస్టులకు వినియోగించాలని దాత చైర్మన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**జనసేన మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మికి ఆహ్వానం.......**

**ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపిన జనసైనికులు**

ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట



శ్రీకాళహస్తిలో జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రేణిగుంట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, ఐటీ వింగ్ నాయకులు దీన్ దయాల్ కు శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆహ్వాన పత్రికను పంపారు. మంగళవారం రేణిగుంట పట్టణంలో కార్యాలయం నందు వేద పండిల ఆశీర్వచనాలతో శ్రీకాళహస్తీశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, ఐటి వింగ్ నాయకులు దీన్ దయాల్ మండల పట్టణ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాలు అందజేసిన ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటామని జనసేన పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అనురాధ, పార్ధ, రమేష్ రెడ్డి, మునికృష్ణ, తోట ముఖేష్, వార్డ్ మెంబర్ మహబూబ్ బాషా, తిలక్, కుమార్, సతీష్, చెందిలి గోవర్ధన్, ఆసాది నవీన్, శ్రీనివాసులు, నాదముని బసవ పున్నయ్య, సారధి, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ ప్రీ--ఫైనల్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి మునిసుబ్రమణ్యం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న హిందీ ప్రీ--ఫైనల్ పరీక్షలను రెండవ మండల విద్యాశాఖ అధికారి ఎ. మునిసుబ్రమణ్యం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలోఎలాంటి అవకతవకలు లేకుండా నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా కూర్చోవడానికి సౌకర్యం, ప్రశ్నాపత్రాల పంపిణీ, సమయపాలన వంటి అంశాలపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మునిసుబ్రమణ్యం మాట్లాడుతూ, ప్రీ--ఫైనల్ పరీక్షలు విద్యార్థుల విద్యా ప్రగతికి కీలకమైనవని, కాబట్టి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరీక్షలను నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన ప్రోత్సహించారు. అలాగే హాజరు శాతం, విద్యార్థుల సిద్ధత, బోధన విధానాలపై పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పరీక్షలు పునాది వంటివని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ హర్ష సాయి చౌదరి టీటీడీకి రూ.కోటి విరాళం..!

ప్రజా భూమి ప్రతినిధి , చంద్రగిరి: (తిరుమల)



హైదరాబాద్ కు చెందిన గుత్తా శ్రీ హర్షసాయి చౌదరి మంగళవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

# దుర్గసముద్రం ఉపసర్పంచ్ చిరంజీవికి మాతృవియోగం

## నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చిరంజీవికి మాతృ వియోగం కలిగింది. ఆ విషయం తెలుసుకున్న



చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మంగళవారం ఆ ఇంటికి వెళ్లి చిరంజీవి తల్లి కస్తూరి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో సర్పంచ్ మిట్టపల్లి ప్రసాదరెడ్డి, జ్యోతీశ్వరరెడ్డిలతో పాటు స్థానిక పార్టీ నేతలు వున్నారు.

# ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అభివృద్ధికి కృషి.... ఎం సుబ్బయ్య.

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య కోరారు. అనంతరం అమరావతి లోని కేంద్ర కార్యాలయంలో ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ఆర్థిక తోడ్పాటు, విద్యా మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందుకు నారా లోకేష్ బాబు సానుకూలంగా స్పందించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# సమ్మెను జయప్రదం చేయండి

## - ఉమ్మడి కార్మిక సంఘాలు

ప్రజాభూమి ప్రతినిధి -శ్రీకాళహస్తి టౌన్




మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఈ నెల 12వ తేదీన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఉమ్మడి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పట్టణ ప్రజలు, దుకాణదారులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు, ఏఐటియూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి నాలుగు మాఢ వీధుల గుండా బైక్ ర్యాలీ సాగింది. నల్ల కార్మిక చట్టాల వల్ల కలిగే అనర్థాలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ప్రజలకు వివరించారు. కార్పొరేట్ లకు మేలు చేకూర్చే నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికలోకం కునారిల్లే ప్రమాదం ఉందనీ, తద్వారా జనజీవనం అస్తవ్యస్తంగా మారుతుందని తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వేణు, రేవతి, ఏఐటీయూసీ నాయకులు కత్తి రవి, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా వేణు యాదవ్

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నింద్ర చిత్తూరు జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా వేణు యాదవును నియమించినట్లు జిల్లా ఓబీసీ అధ్యక్షులు కైలాసం ఒక ప్రకటనలో తెలిపారు నింద్ర మండలం ఐ ఆర్ కండ్రిగ గ్రామానికి చెందిన వేణు యాదవ్ బిజెపి లో చురుకుగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశాడు సందర్భంగా వేణు మాట్లాడుతూ జిల్లా మండల స్థాయిలో ఉన్న ఓబీసీల సమస్య పరిష్కారానికి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా మండల స్థాయి బిజెపి నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు.

# పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి'ని పరామర్శించిన పులివర్తి సుధా రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి ని,టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఇటీవల పాకాల జడ్పిటిసికి క్యాన్సర్ ఆపరేషన్ జరిగింది.పాకాల జడ్పిటిసినంగా పద్మజాబాబు రెడ్డి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.టిడిపి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి భరోసా ఇచ్చినారు.ప్రస్తుతం పాకాల మండలంలో ఉన్న పరిస్థితుల గురించి తెలుసుకొని చర్చించారు.

# మార్గదర్శిని ఇంటర్ విద్యార్థులకు దిక్సూచి- ఇన్చార్జి ప్రిన్సిపల్ సువర్ణ

ప్రజా భూమి ప్రతినిధి :ఏర్పేడు




తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపానాయుడుపేట లో వే ఫౌండేషన్ మరియు మానవత, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల బంగారు భవిత కోసం మార్గదర్శిని పుస్తకాల పంపిణీ కార్యక్రమం పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది. ఇన్చార్జి ప్రిన్సిపల్ సువర్ణ మాట్లాడుతూ "ఇంటర్ తర్వాత ఏ కోర్సు చదివితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో తెలియజేస్తుందీ "మార్గదర్శిని " అని అన్నారు. డిగ్రీలో ఏ కోర్సులు చదవాలని అవగాహన కలుగుతుందన్నారు. వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కళాశాలల పేద విద్యార్థుల ఉన్నత భవితవ్యం కోసం మార్గదర్శిని పుస్తకాల పంపిణీ చేస్తున్నామన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పద్మనాభం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ్ ఆక్సిజన్ సంస్థ ప్రతినిధి కేశవులు, అధ్యాపకులు ఉమా, రామాంజులు, వెంకట సురేష్, శ్రీమన్నారాయణ, శంకరప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వావలంబని పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విస్తరించి, మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించండి

- స్త్రీలు స్వయం సంవృద్ధిని సాధించేందుకు అవకాశం కల్పించండి
- లోక్ సభలో భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- స్వావలంబని పథకం వివరాలను కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన యూనియన్ మినిస్టర్ జయంత్ చౌదరి

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో



భారత ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన "స్వావలంబని పథకాన్ని"ఆంధ్రప్రదేశ్లో విస్తరించి,మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించి, మహిళా సాధికారతకు పెద్దపీట వేయాలని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తద్వారా స్త్రీలు స్వయం సంవృద్ధిని సాధించేందుకు వీలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ పథకాలను.ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో ఆంధ్రప్రదేశ్కు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన "స్వావలంబని పథకాన్ని" ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు తన వంతు పాటుపడున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం లోక్ సభలో స్వావలంబని పథకానికి సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా దేశవ్యాప్తంగా స్వావలంబిని పథకం కింద ఉన్నత విద్యా సంస్థల ఉన్నత విద్యా సంస్థలు. సంఖ్య ఎంత..? వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమం ఈఏపీ వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం ఈడిపి కింద నమోదు చేసుకున్న మహిళా విద్యార్థుల మొత్తం సంఖ్య. ఆంధ్రప్రదేశ్లో ఉన్నత విద్యా సంస్థలకు ఉన్నత విద్యా సంస్థలు కార్యక్రమాన్ని విస్తరించినందుకు ప్రభుత్వం ప్రణాళికలు కలిగి ఉందా. అయితే కవర్ చేయాలని ప్రణాళిక చేసిన సంస్థల సంఖ్యతో పాటు టైం వివరాలేంటి.అలాగే స్వావలంబిని పథకం అమలు కోసం కేటాయించిన, ఆమోదించబడిన, విడుదల చేసిన మొత్తం నిధుల వివరాలు, విత్త నిధులు, మెంటర్షిప్, అవార్డుల కోసం కేటాయించిన ఫండెంత. అదేవిధంగా ప్రభుత్వం, స్వావలంబిని పథకం కింద నైపుణ్య అభివృద్ధి సంస్థల మధ్య ఏవైనా భాగస్వామ్యాలు లేదా అవగాహన ఒప్పందాలు. ఒప్పందాలు. ఏర్పాటు చేయబడ్డాయా, అయితే, దాని వివరాలేంటి. కార్యక్రమం ఫలితాలను ట్రాక్ చేయడానికి ఏదైనా పర్యవేక్షణ లేదా అంచనా విధానం ఉందా. అన్న అంశాలకు సంబంధించిన వివరాలను లోక్ సభలో కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధిత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తక్షణం స్పందించి, లిఖిత పూర్వకంగా తమకు సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎం.ఎస్.డి.ఇ) నీతి.ఆయోగ్ వుమెన్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్లాట్ఫారమ్తో నాలెడ్జ్ పార్టనర్గా సహకారంతో, స్వావలంబిని - ఒక మహిళా వ్యవస్థాపకత కార్యక్రమాన్ని ఫిబ్రవరి, 2025లో అస్సాం, మేఘాలయ, మిజోరం, ఉత్తర ప్రదేశ్ , తెలంగాణాలకు చెందిన ఆరు ఉన్నత విద్యా సంస్థలు ఉన్నత విద్యా సంస్థలు.విశ్వవిద్యాలయాలలో పైలట్ ప్రాజెక్ట్గా ప్రారంభించిందని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ లిఖితపూర్వకంగా అందించిన సమాధానంలో తనకు తెలియజేసినట్లు ఆయన అన్నారు. మంత్రిత్వ శాఖ తన స్వయంప్రతిపత్త సంస్థలైన, నోయిడాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్మెంట్ నైస్బడ్.గువాహతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ఐఐఇ ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. స్వావలంబిని పైలెట్ ప్రాజెక్ట్, యువతిని ఆలోచన నుండి విజయవంతమైన సంస్థ సృష్టికి మార్చడంలో సహాయపడటానికి ఒక నిర్మాణాత్మక, బహుళ-స్థాయి శిక్షణ విధానాన్ని పరిచయం చేస్తుందనీ.ఈ ప్రాజెక్ట్ మహిళా విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడం, వృత్తిగా వ్యవస్థాపకతను కొనసాగించడానికి అవసరమైన మద్దతు విధానాలు, పథకాలు, వనరులు , నెట్వర్క్ల అవగాహనతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అంతేకాకుండా స్వావలంబిని ప్రాజెక్ట్ కోసం లక్ష్య సమూహంలో ఉన్నత విద్యా సంస్థలు .ఉన్నత విద్యా సంస్థలు విశ్వవిద్యాలయాల నుండి 1200 మహిళా విద్యార్థులు ఉన్నారనీ చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.వారు అధిగమించిన సవాళ్లు, స్వయంగా వ్యాపారాలను స్థాపించడానికి ఉపయోగించిన వ్యూహాలను హైలైట్ చేస్తూ విద్యార్థులకు అవేర్నెస్ కల్పిస్తాయని ఆయన చెప్పారు. దీర్ఘకాలిక ప్రభావాన్ని నిర్ధారించడానికి, కార్యక్రమం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఎఫ్ డి పి కూడా కలిగి ఉంటుందని, ఇక్కడ పాల్గొనే .ఉన్నత విద్యా సంస్థలు.విశ్వవిద్యాలయాల నుండి ఫ్యాకల్టీ సభ్యులు ఐదు రోజుల శిక్షణా సమావేశానికి లోబడి ఉంటారనీ,ఈ చొరవ విద్యావేత్తలకు వారి సంస్థలలో ఆశావహ మహిళా వ్యవస్థాపకులకు మెంటర్షిప్ , మార్గదర్శకత్వం చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుందన్నారు.ఐతే ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యక్రమాన్ని విస్తరించడానికి ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని కేంద్ర నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ తెలియజేయడంతో. స్పందించిన తాను.స్వావలంబని పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విస్తరించి, మహిళా వ్యవస్థాపకులకు ఆర్థిక స్వాతంత్ర్యం, స్వయం సమృద్ధిని సాధించేందుకు వీలు కల్పించాలని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు దోహద పడినట్లు అవుతుందని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని చిత్తూరు పట్టణంలో ఏఐటీయుసి సిఐటీయు ఆధ్వర్యంలోబైక్ ర్యాలీ


ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో




పట్టణంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర .సిఐటియు పట్టణ నాయకులు సురేంద్ర అధ్యక్షతన బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని, నూతన విత్తన చట్టాన్ని నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు, అఖిలభారత రైతు కిసాన్ సంయుక్త మోర్చ ఈనెల 12 తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సంబంధ విజయవంతం చేయాలని ఈరోజు ఉదయం 11 గంటలకు మున్సిపల్ పార్కు నుంచి దర్గా చౌకు హాస్పిటల్లో ఓటీకే రోడ్డు ద్వారా గాంధీ విగ్రహం వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య జెండాలు ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాడాల సుబ్బారావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి భారతదేశ కార్మిక వర్గం త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల రద్దు వెనుక బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉన్నదని ఈ లేబర్ కోడలు వలన దేశాల కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని విధానం ఉద్యోగ భద్రత ఈవినింగ్ పెట్టుకునే అధికారం సమ్మె హక్కు లాంటి అనేక హక్కుల కోల్పోయి ఏ జమానులకు కార్మికుల ఆధునిక బానిసలుగా మారే ప్రమాదం ఉందని అందుకే లేబర్ కోర్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగించాల్సిందని వారు తెలిపారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యలను నివారించడంలో విఫలం చెందిందని అలాగే భారతదేశ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతాంగ సమస్యల పరిష్కారం కావాలండి రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టాన్ని తేవాలని స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశంలో గ్రామీణ ప్రజల పేదరికం పోయేందుకు యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తారీకున జరుపు సార్వత్రిక సమ్మెలో చిత్తూరు జిల్లాలో ఉన్న ఉద్యోగ కార్మిక కర్షక పేద ప్రజలందరూ కలుసుకొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు గారు సిఐటియు జిల్లా కార్యదర్శి గిరిధర్ గుప్తా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగరాజు ఏఐటియుసి చిత్తూరు పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర ఏఐటీయూసీ నాయకులు విజయకుమార్ రమాదేవి రఘు జయశంకర్ సురేషు బుల్లెమ్మ సిపిఎం పార్టీ నాయకులు సురేంద్ర తదితరులు నాయకత్వం వహించారు.

# పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

- అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి
- ఐ. వి. ఆర్. ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:




ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా,మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదనిలో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కరశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానశీగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారశీ చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పుడు ఎండార్స్ మెంటు లేకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక--ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పి3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి, పారదర్శకత, బాధ్యతతో సమన్వయముతో నిర్వహించాలి అని తెలిపారు. పి3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని తెలిపారు. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఐ. వి. ఆర్ . ఎస్, పి 4, సర్వే, టెంపుల్, హెల్త్ తదితర అంశాల పై అధికంగా పిర్యాదులు వస్తున్నందున సంబందిత సచివాలయ సిబ్బంది ఐ. వి. ఆర్. ఎస్. పైన అవగాహన కలిగి ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని, ఎటువంటి పిర్యాదులు రాకుండా చూడాల్సిన బాధ్యత సంబందిత శాఖల వారిదేనని సూచించారు. అక్షర ఆంధ్ర" ద్వారా ప్రతి పౌరుడికి చదువు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిడిఓ నారాయణ రెడ్డి, డి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్ సి పి ఓ వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి,అనిమల్ హస్బండ్రీ జెడి డాక్టర్ రవికుమార్, రవాణా శాఖ అధికారి మురళీమోహన్, డి ఎస్ ఓ రాజు, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ కుమార్ సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆదేశాలతో నాయుడుపేటలో మెగా జాబ్ మేళా కి విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి
నాయుడుపేట పట్టణం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాయుడుపేట నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. జాబ్ మేళా ను ఉద్దేశించి ఆర్ లోకనాథం జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాయుడుపేట నందు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13000/- నుంచి 20000/- వరకు కనీస వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు. అదేవిధంగా ఈ జాబ్ మేళా ను యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వారి కుటుంబానికి ఆర్థికంగా, సాంఘికంగా వారి అండగా ఉంటూ వారు ఎదుగుదలకి చాలా మంచిగా దోహదపడతారని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సూళ్లూరుపేట నియోజకవర్గం లో గవర్నమెంట్ ఐటిఐ తడ స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం నిరంతరం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ కుమారి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి వారికి అలాగే ఫైనల్ ఇయర్ చదువుతున్నటువంటి వారికి ఇలాంటి జాబ్ మేళా జరగడం వల్ల ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని తెలియజేశారు. ఈ జాబ్ మేళాకి 13 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 311 మంది హాజరవగా,123 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ అర్హత పొందడం జరిగింది. అలాగే 17 మంది ఇంటర్వ్యూలకు షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. అలాగే ఈ జాబ్ మేళా లో ఉద్యోగం పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ కుమారి,వాసప్ప, ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్, లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సత్యవేడులో గంగమ్మ గుడి ధ్వంసం

**-లారీ ఓనర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి-సీపీఎం డిమాండ్**
**-సీపీఎం పార్టీ నాయకులు మెలగు రమేష్, దేశాండి అరుణాచలం**

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



సత్యవేడు గాంధీ వీధిలో ఉన్న గ్రామ దేవత గుడినీ డీ కొట్టి కూల్చి వేసిన క్వారీ లారీ ఓనర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలాని సీపీఎం పార్టీ నాయకులు మెలగు రమేష్, దేశాండి అరుణాచలం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సత్యవేడు మండలం, నాగలాపురం మండల లో నిర్వహిస్తున్న గ్రావెల్ క్వారీ వలన రెండు మండలం లో ప్రమాదాలు తో పాటు పర్యావరణ కాలుష్యం ఏర్పడి ప్రజలు ఆరోగ్యం క్షినిస్తుందని ఆవేదన వేక్తం చేసారు. క్వారీ నిర్వహణ విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు పరిపాలన చేసే టీడీపీ ప్రభుత్వనికి తేడా లేదు అన్ని విమర్శలు చేసారు. ప్రభుత్వం స్పందించి గ్రామ దేవత గుడిని పుననిర్మాణం చేసి క్వారీ లను నియంత్రణ చేసి జన సంచారం లేని సమయం లో క్వారీ లారీ లకు ప్రవేశం కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ డిమాండ్ చేసారు. క్వారీ లారీలు వలన ఇప్పటికే మండలం లో ఉన్న రహదారులు ధ్వంసం అయి వాహనాలు నడపలేని పరిస్థితి ఏర్పడి రోజుకోక ప్రమాదాలు జరుగుతుంది. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే ప్రజలంధరని కలుపుకోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కేవీపీస్ మండల కార్యదర్శి విజయభాస్కర్ పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

ప్రజాభూమి ప్రతినిధి నేర విభాగం తిరుపతి



ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాల్య విక్రమ్(19) 9వ తారీఖున రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో డిజైర్ కారు ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది.తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తుమ్మలగుంట పంచాయతీ, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాలే విక్రమ్, స్నేహితుడు రాజ్ కుమార్ తో కలిసి యమహా ఎఫ్ జెడ్ మోటార్ సైకిల్ పైన సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో ఉప్పరపల్లి రోడ్ లో వస్తుండగా, సుజుకి స్విఫ్ట్ డిజైర్ వెహికల్ బైపాస్ నుంచి ఎస్వీ యూనివర్సిటీ వైపు అతివేగంతో దూసుకురావడంతో ప్రమాదవశాత్తు మోటార్స్ ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. శతఘాతులను అత్యవసర చికిత్స నిమిత్తం రుయా హాస్పిటల్ కి తరలించారు, విక్రమ్ చికిత్స పొందుతూ 10:30 రాత్రి మరణించాడు, రాజ్ కుమార్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్లు ఎంఆర్ పల్లి పోలీసులు తెలిపారు. కారును నడిపిన వ్యక్తి ఏర్పేడు మండలం, సరస్వతి కండ్రిగ గ్రామానికి చెందిన శ్రీహరి అని గుర్తించారు. అతని నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు ఎంఆర్ పల్లి సిఐటి చిన్న గోవిందు మీడియా వారికి తెలిపారు.ఎస్ఐ ముత్యాల రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఏపీ కుస్తీ అసోసియేషన్ అండర్ 17 బాలికల 43 కేజీల విభాగంలో స్టేట్ గోల్డ్ సాధించి నేషనల్ కి సెలెక్ట్ ముని ఉష

ప్రజాభూమి ప్రతినిధి:సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మొదటి బైపిసి చదువుతున్న జడ ముని ఉష ఈనెల 6 7 తారీఖులలో చిత్తూర్ డీఎస్సీ స్టేడియంలో జరిగిన ఏపీ కుస్తీ అసోసియేషన్ అండర్ 17 బాలికల 43 కేజీల విభాగంలో స్టేట్ గోల్డ్ సంపాదించి నేషనల్కి సెలెక్ట్ అవడం జరిగింది. ముని ఉషా తండ్రి జడ రత్నయ్య తన కూతురి ప్రతిభను చూసి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ప్రత్యేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలను విద్యార్థులను కోచ్ ఉదయ కుమార్ ప్రత్యేక తర్ఫీదు తో పిటి మేడం బి సుధ చొరవతో ప్రిన్సిపాల్ మేడం. కే రేచల వాణి సహాయ సహకారాలతో తమవంతుగా పిల్లలను తీర్చిదిద్ది నేషనల్ కు సెలెక్ట్ అవడం తమకెంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని వామపక్ష కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట



కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గ కేంద్రంలో బైక్ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ నిరసన ర్యాలీ హోలీ క్రాస్ సర్కిల్ నుండి ప్రారంభమై సూళ్లూరుపేట పురవీధులలో ప్రచారం చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు మోదుగుల పార్థసారథి మాట్లాడుతూ ఈరోజు సూళ్లూరుపేటలో కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనేక పోరాటాలలో స్వాతంత్రం రాక మునుపు నుండి కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి 29 కార్మిక చట్టాలను తెచ్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు, సిఐటియు అధ్యక్షులు చంద్రశేఖర్, లక్ష్మయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తేవడం దుర్మార్గమన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ల ద్వారా సమ్మె చేసుకునే హక్కు,జీతాలను అడిగే హక్కు,యూనియన్ల ఏర్పాటు,ఎనిమిది గంటల పని విధానం,ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత,ఉపాధి హామీ చట్ట నిర్వీర్యం చేసే పలు చట్టాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెచ్చి కార్మికుల జీవనానికి ఉరిబిగుస్తున్నదని ఆవేదన వ్యక్తపరిచారు. అలాగే మహిళలు పగలు డ్యూటీలు మాత్రమే చేసే విధంగా ఉన్న చట్టానికి విరుద్ధంగా పగలు,రాత్రి తేడా లేకుండా 12 గంటలు పనిచేయాలని నిర్బంధ చట్టం తేవడం అన్యాయమన్నారు. కాబట్టి ఈరోజు కార్మికులు,ఉద్యోగులు అందరూ ఈ చట్టాన్ని పూర్తిగా దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. అయినా కేంద్ర బిజెపి ప్రభుత్వం తమకు మెజార్టీ ఉందన్న అహంభావంతో చట్టాల అమలుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు.ఇలాంటి కార్మిక చట్టాలను వ్యతిరేకించవలసిన రాష్ట్ర పాలకులు చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,ఇంతక మునుపు పాలించిన జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్లో తమ ఎంపీలతో మద్దతు తెల్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాబట్టి ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలను ప్రజలు తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కార్మికులు ఉద్యోగులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కే శ్రీనివాసులు, రమణయ్య, ఆనంద్ బాబు, సిఐటియు నాయకులు పద్మనాభయ్య,అల్లయ్య, సుధాకర్ రావు, లక్ష్మమ్మ, బాలయ్య, అశోక్ కోటయ్య వెంకట కృష్ణయ్య శ్రీనివాసులు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం లోగోను-ఆలయ నమూనా-క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:





చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తలకోనలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే పులివర్తి నానినూతన ఆలయ నమూనాను,శివాలయం లోగోను,క్యాలెండర్ నుఆవిష్కరించారు. తలకోన శ్రీసిద్దేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని,ఆహ్వానం పలికిన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆగమ శాస్త్రాలు, హిందూ ధర్మ సనాతన ఆచారాలకు అనుగుణంగా మహాశివరాత్రి ని అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు.ఆలయంలో ఇప్పటికే జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల పనుల గూర్చి ఈవో ,ఛైర్మెన్ ని అడిగి తెలుసుకున్నారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువగా ఉండనుండటంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా త్వరిత గతిన దర్శన ఏర్పాట్లు, అన్నదాన కార్యక్రమాలు చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు రానుండడంతో సిసి కెమెరాలతో పాటుగా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేయాలని తెలిపారు.అనంతరం నూతన ఆలయ నమూనాను, శివాలయం లోగోను, క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి వేదపండితులచేత వేదాశీర్వచనం అందించిన ఆలయ ఈఓ ,ఛైర్మెన్,పాలక మండలి సభ్యులు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో 'ఐలు' అభ్యర్థి సత్తు అంకయ్య ఎన్నికల ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి కోర్టు ప్రాంగణంలో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) తరపున ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికలలో అభ్యర్థిగా సత్తు అంకయ్య పోటీలో ఉన్నారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో పలువురు న్యాయవాదులను కలిసి ఎనిమిదో నంబర్ వద్ద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా కోరారు. న్యాయవాదుల కు సంబంధించిన వివిధ సమస్యలను కౌన్సిల్లో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ నిచ్చారు. ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేసి, ప్లే కార్డులను ప్రదర్శించి వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐలు నాయకులు కాకి చిన్న అంకయ్య, న్యాయవాదులు పి పార్థసారథి, వి. భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు వాటర్ బాటిల్స్ అందజేసిన దాతలు



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు 650 కేసుల వాటర్ బాటిల్స్ ను పలువురు దాతలు అందజేశారు. శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్ రెడీమేడ్ సంఘం జైన్స్ అసోసియేషన్ జులుగంటి సుబ్బారావు, జులుగంటి ప్రకాష్, తేర్ల లక్ష్మి నరసింహ, ప్రకాష్ తదితరులు సంయుక్తంగా 96 వేల రూపాయల విలువైన 650 కేసుల విలువైన వాటర్ బాటిల్స్ బొజ్జల బృందమ్మ, ఆలయ ఇఓ బాపిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు. బోర్డు మెంబర్స్. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కాళహస్తీశ్వరునికి గొడుగులు వితరణ

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కైలాసంగా ఖ్యాతి గడుస్తున్న శ్రీ కాళహస్తీశ్వర ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజైన భక్తకన్నప్ప కొండపై కైలాసనాథ స్వామి ధ్వజారోహణము రోజున బ్రహ్మోత్సవాలలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి వాహన సేవలకు అలంకరించేందుకు చెన్నై హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆర్.ఆర్ గోపాల్ జీ ఆధ్వర్యంలో ఐదు గొడుగులను శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ అధికారులు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ చేతులు మీదుగా మంగళవారం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ప్రత్యేకంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటం తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ట్రస్టీ ఆర్. ఆర్ గోపాల్ జీ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుగ్రహంతో గత 15 సంవత్సరాలుగా శ్రీకాళహస్తీశ్వర ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రియ భక్తుడైన భక్త కన్నప్ప కొండపై కైలాసనాథ స్వామి ధ్వజారోహణం రోజున ఈ గొడుగులను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏ ఈ ఓ మోహన్, విద్యాసాగర్ మరియు శ్రీకాళహస్తీశ్వరాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పరిష్కార దిశగా రైల్వే గేట్ సమస్య

### -ఎమ్మెల్యే చెరువుతో అండర్ బ్రిడ్జ్ ఓవర్ బ్రిడ్జ్ పనులు మంజూరు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

దశాబ్దాల తరబడి ప్రయాణికులకు చుక్కలు చూపించిన ఏకాంబరకుప్పం రైల్వే గేట్ సమస్య ఎట్టకేలకు పరిష్కారం కానుంది ఎమ్మెల్యే భాను ప్రకాష్ చొరవతో ఈ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్ గేట్ సమస్య పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, రైల్వే, ఆర్ అండ్ బీ అధికారులు ఏకాంబరకుప్పం రైల్వే స్టేషన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి -- రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం పై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. మంగళవారం రైల్వే గేటు ప్రాంతానికి చేరుకున్న వారు చిత్తూరు లోని ఆర్అండ్బి సర్కిల్ అరక్కోణం రేణిగుంట లైన్ మధ్య రైల్వే కి.మీ. 97 / 19 -- 21 వద్ద లెవెల్ క్రాసింగ్ నెం: 49 కి.మీ.కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి- రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం. నగరి- పల్లిపట్టు రోడ్డు యొక్క 1/4--6 ప్రొఫైల్ , క్రాస్ సెక్షన్లను సరిగ్గా చూపించే అలైన్మెంట్ డ్రాయింగ్ను ప్రత్యక్ష పరిశీలన చేసి ఆమోదించారు. ఏ ప్రాంతంనుం ఎంతవరకు వంతెన నిర్మాణం ఉంటుందని రైల్వే అధికారులు సిద్ధం చేసిన ఓవర్ బ్రిడ్జి ప్లాన్ చూస్తూ పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సవవేశమైన వారు వంతెన నిర్మాణానికి చేయవలసిన భూసేకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఆపై కోసలనగరంలో పరిశ్రమల స్థాపన విషయమై కలెక్టర్తో ఎమ్మెల్యే చర్చించారు. చర్చల అనంతరం 9 మంది బాధితులకు ఎమ్మెల్యే రెఫరల్ ద్వారా వచ్చిన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, తహసీల్దార్ రవికుమార్, సీఐ మల్లికార్జున రావు, పట్టణపార్టీ అధ్యక్షులు గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాసన్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణ, నాయకులు సురేష్ నాయుడు. నారాయణ స్వామి నాయుడు. రజనికాంత్, శ్రీధర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో పర్యటించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ అరుణబాబు

ప్రజా భూమి ప్రతినిధి: నాయుడుపేట పట్టణం



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం బిరద వాడలో ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ ఎండి అరుణ్ బాబు మంగళవారం పర్యటించారు. స్థానిక అధికారులతో కలిసి బిరదవాడ లో నూతనంగా నిర్మిస్తున్న గృహాలను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. పెండింగ్ లో వున్నా బిల్లులను క్లియర్ అయ్యేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చెవిరెడ్డిని కలసిన ఎమ్మెల్సీ సిపాయి

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్




తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంకు చేరుకున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా



కలిశారు. అలాగే చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సుబ్రమణ్యంరెడ్డిలు కలసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వ చెవిరెడ్డి కుటుంబంపై కక్ష కట్టడాన్ని తప్పు బడుతూ విచారం వ్యక్తం చేశారు.

## సమస్యల పరిష్కారంపై సమరశంఖం పూరించిన ఉపాధ్యాయులు

### 13 న చిత్తూరు కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ ఆధ్వర్యంలో ధర్నా



ప్రజాభూమిప్రతినిధి - నగరి

సమస్యల పరిష్కారంపై ఉపాధ్యాయులు సమ రశంఖం పూరించారు. ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 13న చిత్తూరు కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్టీయూ సిద్ధం చేసిన కరపత్రాలు చేతబట్టి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు 12 వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి, 30% తప్పకుండా మధ్యంతర భృతి మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు సుమారు 35 వేల కోట్ల రూపాయలు దశలవారీగా మంజూరు చేయాలన్నారు, సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు, 2003 డిఎస్సి ఉపాధ్యాయులను కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలన్నారు, గత 15 మాసాలుగా రిటైర్ అవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యూటీ, సరెండర్ లీవు బకాయిలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 13వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఆపై కూడా సమస్యలు పరిష్కారం చేయకుంటే ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేయనున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గిరిబాబు , నగరి డివిజన్ కన్వీనర్ లక్ష్మి నారాయణ, రాష్ట్ర నాయకులు సుబ్రమణ్యం, జిల్లా కౌన్సిలర్లు నాగభూషణం, మోహన్, మహేంద్రన్, గణేషన్, రమేష్, మండల అధ్యక్షులు అయ్యప్పన్, ప్రదానకార్యదర్శి వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయం.. ప్రజల సేవలో బొజ్జల కుటుంబం

### - కల్లిపూడికి తీరిన దశాబ్దాల కష్టం!

ప్రజాభూమి ప్రతినిధి :తొట్టంబేడు



గత ఎన్నికల సమయంలో 'ఇంటింటికి మీ బొజ్జల' ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం, కల్లిపూడి గ్రామస్తులకు ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుకున్నాం. ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న బొజ్జల రిషిత రెడ్డి , ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని ఈ బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక చొరవ చూపారు. రిషిత రెడ్డి పర్యవేక్షణలో, ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి రూ. 22.50 లక్షల వ్యయంతో ఈ తెలుగు గంగ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి, నేడు ప్రజలకు అంకితం చేశారు. స్మశాన వాటికకు వెళ్లే దారిలో దశాబ్దాల కాలంగా ఉన్న ఇబ్బందులకు నేటితో తెరపడింది. ఈ కార్యక్రమంలో తోట్టంబేడు మండల అధ్యక్షులు మునిరాజు నాయుడు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు. టిడిపి సీనియర్ నాయకులు గ్రామస్తులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

ప్రజాభూమిప్రతినిధి - నగరి



కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద సమ్మెకు సంబంధిత గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలు రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని దీనివల్ల కార్మిక వర్గం సమ్మె చేసే హక్కుని, సంఘం పెట్టుకునే హక్కును, కనీస వేతనాలు పొందే హక్కును, పని గంటల హక్కుని కోల్పోతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ సమర శంఖం పూరించిందని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుందన్నారు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరి పట్టణ కార్యదర్శి వేలన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి, గ్రీన్ అంబాసిడర్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర నాయకులు సూర్య ప్రభ, ఉషారాణి నీరజ, హంస, ముత్తు, యేసు ,షెరావూదీన్ మస్తాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరి బడిని కాపాడుకుందాం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఊరిబడిని కాపాడుకుందామని యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సి. వెంకటకృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం యుటిఎఫ్ డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 'ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం.. ఊరి బడిని కాపాడుకుందాం' గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక విద్యను నీరుగార్చేలా విద్యావ్యవస్థలో మార్పులను తీసుకొస్తున్నాయని మండిపడ్డారు. ఇందులో ఒకటి ప్రభుత్వ బడుల విలీనమని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు నడుంకట్టాలని పిలుపునిచ్చారు. కుమారస్వామి, దేవరాల నిర్మల వయ్యాల మధు, మోహన్ బాబు, సూర్యప్రకాష్, జి శ్రీనివాసులు, హేమంబరదరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యపుపందిరి వాహనంపై కాళీయ మర్ధనుడి అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన మంగళవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు కాళీయ మర్ధనుడి అలంకారంలో ముత్యపుపందిరి వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం





కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య అలంకార ప్రియుడైన శ్రీవారు ఒక్కొక్కరోజు ఒక్కొక్క వస్త్రాభరణ అలంకారంలో దేదీప్యమానంగా వెలిగిపోతుంటాడు. ప్రత్యేకంగా మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించే ముత్యపుపందిరిపై భక్తులను చల్లగా ఆశీర్వదిస్తాడు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను ప్రశంసిస్తోంది. సముద్రం మనకు ప్రసాదించిన మేలివస్తువులలో ముత్యం ఒకటి. చల్లని ముత్యాల కింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూరుస్తుందనడంలో సందేహం లేదు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణబట్టార్ బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుడా లేఔట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి:డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :నాయుడు పేట పట్టణం



నాయుడుపేట మండలంలోని మేనకూరు పంచాయతీలో గల చలివేంద్ర గ్రామం వద్ద ఏర్పాటు కానున్న తుడా లేఅవుట్ అభివృద్ధికి ఈనెల 14వ తేదీలోపు ప్రణాళికలు సిద్ధం చేసి పంపాలని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, జాయింట్ కలెక్టర్ తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ ఎన్ మౌర్య లతో కలసి చలివేంద్ర గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న లేఅవుట్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మేనకూరు, గ్రద్ద గుంట తిమ్మాజీ కండ్రిగ పంచాయతీలకు సంబంధించిన 100 ఎకరాల్లో తుడా లేఅవుట్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేనకూరు ప్రాంతంలో తుడా లేఅవుట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. లేఅవుట్ కు అవసరమైన భూసేకరణ పనుల ప్రణాళికను సిద్ధం చేసి తమకు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారి వెంట నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ,తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి,నెలవల రాజేష్,కట్టా వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తలకోన మహా శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే పులివర్తి నానికి ఆహ్వానం

**ఆహ్వానం పలికిన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో**



ప్రజాభూమిప్రతినిధి :యర్రావారిపాలెం

ఆగమ శాస్త్రాలు, హిందూ ధర్మ సనాతన ఆచారాలకు అనుగుణంగా మహాశివరాత్రి ని అత్యంత వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని ఆలయకమిటీ ని ఆదేశించారు. ఆలయంలో ఇప్పటికే జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల పనుల గూర్చి ఈవో ,ఛైర్మెన్ గారిని అడిగి ఎమ్మెల్యేతెలుసుకున్నారు. శివరాత్రి సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువగా ఉండనుండటంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా త్వరిత గతిన దర్శన ఏర్పాట్లు, అన్నదాన కార్యక్రమాలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు రానుండడంతో సిసి కెమెరాలతో పాటుగా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నూతన ఆలయ నమూనాను, శివాలయం లోగోను, క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి వేదపండితులచేత వేదాశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డ్ కార్యదర్శి రంజిత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఓతూర్ రసూల్

ప్రజాభూమి,పులివెందుల



తాడేపల్లి లో రాష్ట్ర ఇంటర్ బోర్డ్ ఆఫీసులో ఇంటర్ బోర్డు కార్యదర్శి రంజిత్ భాష ను మంగళ వారం వైఎస్ఆర్సిపి దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రసూల్ మర్యాదపూర్వకంగా కలసి దుశాల్వాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా నూర్ భాషా సంఘం గురించి ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నూరుబాస సంఘ నాయకులు కాసింబి, చిన్న మస్తాన్, హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**-కొల్లకుంట, అబ్దుల్ కాలనీలో వార్డు పర్యటన**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ ప్రజా సమస్యలకు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు మౌలిక వసతులను కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం పట్టణంలో కొల్లకుంట, అబ్దుల్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలో అధికారులతో కలిసి వార్డు పర్యటన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ రాజకీయ పార్టీలకు అతీతంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో నూతనంగా రహదారులు, కాలువలు, వీధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వార్డుల ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా నిధులు లేక పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, అయితే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 92.50 కోట్లను విడుదల చేయించడం జరిగిందన్నారు. ఆ నిధులతో అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ప్రజలు సైతం పట్టణ అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, నాయకులు శివశంకర్, యల్లప్ప, రామాంజి, నాగభూషణ్, రాఘవేంద్ర, అనిల్, సురేష్, రవి, శేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ తల్లుల ఆరోగ్యానికి భరోసా - పీఎంఎస్ఎంఏ ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి :



ప్రతి నెల 9, 10 తేదీల్లో నిర్వహించే ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర గ్రామ ప్రాథమిక వైద్యశాలల్లో గర్భిణీ తల్లులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జగన్మోహనరావు, డాక్టర్ మంజులాదేవి డాక్టర్ నజ్మా ఆధ్వర్యంలో రక్తపరీక్షలు, బీపీ పరీక్షలు సహా పూర్తి ఆరోగ్య పరిశీలన చేపట్టా రు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ఈ పరీక్షల ద్వారా రక్తహీనత, అధిక రక్తపోటు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని తెలిపారు. దీంతో తల్లి--బిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుందని, సురక్షిత ప్రసవానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గర్భిణీ మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అధికారుల సమన్వయంతో శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

అధికారుల సమన్వయంతో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సమర్ధవంతంగా పనిచేయాలని తహసిల్దార్ నరసింహ కుమార్ తెలిపారు. మంగళవారం శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశమే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరగబోవు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ అధికారులు ప్రతిరోజు పరిశుభ్రత పాటించాలని అవసరమైతే ఎక్కువ మందిని ఈ బ్రహ్మోత్సవాల సమయంలో ఈ ప్రాంతంలో పెట్టాలని అన్నారు. అనంతరం శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఎన్నో సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలను చూడడం జరిగిందని కానీ కొన్ని సందర్భాల్లో కొన్ని అవాంఛనీయ సంఘటనలు జరగడం అందరినీ ఇబ్బంది పెట్టడం జరిగిందని ఈ సంవత్సరం ముందు జాగ్రత్త చర్యగా ఎలాంటి అధికారుల నుండి కానీ భక్తుల నుండి కానీ ఎలాంటి సమస్యలు కనిపించకుండా చూడాలని అధికారులు కోరారు. 13వ తేదీ నుండి ప్రతిరోజు రథం తిరుగుతూ ఉంటుంది అలాంటి సమయంలో ట్రాఫిక్ వన్ వే చేయడం పోలీస్ అధికారులను కోరారు. మాడవీధులలో రథం తిరిగే సమయంలో ఎలాంటి అపరిశుభ్రత ఉండకుండా మున్సిపల్ అధికారులను తనిఖీ చేసుకోవాలని కోరారు. ఆలయ ఈవో రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలు లాగే ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తాను సాయి శక్తుల కృషి చేస్తానని, అర్బన్ సీఐ బీవీ చలపతి మాట్లాడుతూ మూడు విడతలుగా ట్రాఫిక్ లో ఏర్పాటు చేసి ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోస్టల్ ను విడుదల చేయడం జరిగింది.



## స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డ్ కార్యదర్శుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర జేఏసీ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డ్ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ ని గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ఎం ఎస్ . నెంబర్11 ప్రకారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల విధులు స్పష్టంగా నిర్దేశించబడ్డప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉద్యోగులపై అనధికార డిప్యూటేషన్లు, నిరంతర బి ఎల్ ఓ విధులు, అతివ్యాప్తి పనిభారం, రాత్రి మరియు సెలవుదినాల పనులు విధించబడుతున్నాయని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన స్పష్టమైన ఆదేశాల ప్రకారం బి ఎల్ ఓ విధులు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకే పరిమితం కాకూడదని, ఇతర అర్హత కలిగిన శాఖల ఉద్యోగులకు కూడా అప్పగించవచ్చని ఉన్నప్పటికీ, ఆ ఆదేశాలు అమలుకావడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల్లో జరిగిన అకాల మరణాలు నిరంతర పని ఒత్తిడి, మానసిక భారంతో సంబంధం ఉందన్న అభిప్రాయం ప్రజల్లో విస్తృతంగా ఉందని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మెరిట్ లిస్టులు మరియు పదోన్నతులు ఆలస్యం కావడం వల్ల ఉద్యోగుల మనోధైర్యం దెబ్బతింటోందని, వాటిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్, కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ జి షేక్ మహబూబ్ బాషా, జిల్లా స్థానిక జేఏసీ నాయకులు.

## ప్రజల సమస్యల పరిష్కారం చేయాల్సిన బాధ్యత అధికారుల ది మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



డీ కే టి ,మరియు,ప్రభుత్వ, పట్టా భూములలోని ఆక్రమణకు గురైన ప్రధాన రహదారులు,ఆయకట్టు రస్తాలు, కాలువలు, శ్మశానాలు తదితర సకల రెవెన్యూశాఖ సమస్యలను, భూ రీసర్వే, ద్వార నైనా పక్కాగా తేల్చి,ఫీల్డ్ లో, మరియూ,రెవెన్యూశాఖ రికార్డుల యందు పూర్తిగా విడకొట్టి, శాశ్వత పరిష్కారం చేసి గ్రామాలలో ప్రజలకు, సమస్యలు, కక్షలు లేకుండ చేయాల్సిన బాధ్యత రెవెన్యూశాఖ అధికారులపై ఎంతైనా ఉన్నదని, తెల్లపాడు మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి, అధికారులను కోరారు. వాస్తవంగా పూర్వం నుండి ప్రజలు, రైతులు,సకల సౌకర్యాలకు వినియోగిస్తున్న , ఏ,డబ్ల్,తదితర ప్రభుత్వ భూములను, ఫీల్డ్ కు వెళ్లి చూచిన తర్వాత ,రస్తాలు,తదితర అవసరాలకు,వదలి ఏరైతు కైనా ఇవ్వాల్సిన, డీ కే టీ పట్టాలను, చట్ట విరుద్ధంగా, కాసులకకృతి,ంాజకీయ ఒత్తిడికి, లోబడి, ఎలాంటి విచారణ లేకుండ, రెవెన్యూ అధికారులు, ఆఫీస్ ల్ల కూర్చుని కేవలంరెవిన్యూ రికార్డుల్లో ఖాళీగా, ఉన్న ప్రభుత్వ భూములకు హక్కుపత్రాలు ఇచ్చి,ప్రతిగ్రామంలో ప్రజలకు90% తగాదాలు రెవెన్యూశాఖ లోని కొంత మంది అక్రమ సంపాదనకు కక్కృతి పడిన అధికారులు చేసిన తప్పిదాలే. కాబట్టి, ప్రాధాన రహదారులు,ఆయకట్టు రస్తాలు, శ్మశానాలు, కాలువలు, తదితర ప్రజలకు,రెవెన్యూ పరమైన సౌకర్యాలకు , ఏ రైతు ఆక్షేపణ లేకుండా, రెవెన్యూశాఖ రికార్డుల యందు,పొందుపరచాలి. నిష్పక్షపాతంగా,ఎలాంటి రాజకీయాలకు, లంచాలకు తలొగ్గ కుండా, మీ శాఖ అధికారులు చేసిన తప్పులను సరిదిద్దే అవకాశాలు మీకే ఇచ్చినందున ,ఇప్పటికైన, భూ రీసర్వే, చుట్టుపక్కల రైతుల సమక్షంలో జరిగిన తర్వాత ,ప్రతి గ్రామంలో గ్రామ సభ జరిపి రికార్డులలో పొందు పరచి ,గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్య త రెవెన్యూశాఖ అధికారులదేనని ఒక రైతుగా ప్రజల తరపున తెలియ చేస్తున్నాను అన్నారు. తూతూ మంత్రంగా ,భూ రీసర్వే చేసి,ప్రజలకు, సకల రెవిన్యూ సమస్యలు పరిష్కారంకాకుండా, అక్రమార్కులకు శాశ్వత హక్కులు, కల్పించి భావితరాలకు ద్రోహం చేయకుండా ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, ఆవేధన వ్యక్తం చేశారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి,పులివెందుల

మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు 5వ తరగతి ప్రవేశా ల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హరిత మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తిగల 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.

నోటిఫికేషన్ వివరాలు : ప్రవేశాల నోటిఫికేషన్ విద్యాసంవత్సరం 2026--27 కడప జిల్లాలోని నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి 5వ తరగతి ప్రవేశాలకు,అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిం చబడుతున్నాయి అని తెలిపారు. దరఖాస్తు చివరి తేది: 04-03-2026,5వ తరగతి ప్రవేశ పరీక్ష:

ఆన్‌లైన్ పరీక్ష -- 12-04-2026,దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించాలని ఆమె తెలిపారు. అధికారిక వెబ్‌సైట్ ఎం జె పి ఏపీ బీసీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్. ఏపీ సి ఎఫ్ ఎస్. ఐ ఎన్ సంప్రదించాలన్నారు.

## సింహాద్రిపురంలో అట్టహాసంగా బిటెక్ రవి గారి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల( సింహాద్రిపురం)


పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బిటెక్ రవి గారి జన్మదిన వేడుకలను మంగళవారం సింహాద్రిపురం మండల కేంద్రంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక బస్ స్టాండ్ సెంటర్ వద్ద పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ బిటెక్ రవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు రాజా గోపాల్ రెడ్డి, ప్రముఖ నాయకులు సుదర్శన రెడ్డి, జాకీర్, తుల్లా, మొహమ్మద్ రఫీ, భాష మరియు కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బాణసంచా కాల్చి, నినాదాలుచేస్తూ బస్ స్టాండ్ సెంటర్ వద్ద పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

## నాణ్యతలో రాజీ పడొద్దు....

**-గడువులోగా పనులు పూర్తి చేయండి**

**-ఇంజనీర్లను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణానికి తలమానికంగా ఉన్న రైల్వేరోడ్డు విస్తరణతో పాటు నూతనంగా నిర్మాణం చేస్తున్న రోడ్డు పనుల్లో ఎక్కడా కూడా నాణ్యతలో రాజీ పడకుండా పూర్తి నాణ్యతతో రోడ్డు పనులను చేయించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం ఇంజనీర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ రైల్వే రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ఎంత వెడల్పు వేస్తున్నారు, పనుల నాణ్యత, ప్రజలను కలిసి అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంజనీర్లకు పనులు జరిగే సమయంలో తప్పకుండా అందుబాటులో ఉండి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నాణ్యత ఎక్కడైనా లోపించింది అన్న అనుమానాలు వచ్చిన వెంటనే కాంట్రాక్టర్లకు హెచ్చరించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలన్నారు. రోడ్డు పూర్తయిన తర్వాత క్యూరింగ్ బాగా చేయించాలని సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికన్నా ముందు మున్సిపల్ కమిషనర్ తన ఛాంబర్ లో ఇంజనీర్లతో పాటు అకౌంట్స్ అధికారులతో రూ.92.50 కోట్ల అభివృద్ధి పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు, బిల్డింగ్ బిల్లులు, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అకౌంట్స్ అధికారులు శోభన్ రెడ్డి, మనోహర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ.. ఆరోగ్యం.. సైకిళ్లతో సాధ్యం

- బైకులు, కార్ల బదులు సైకిళ్ల వినియోగం పెరగాలి
- ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్నీ కాపాడుకుందాం
- మంగినపూడి బీచ్ వద్ద సొంత ఖర్చులతో 10 సైకిళ్లు ఏర్పాటు చేస్తా
- మార్కెట్ యార్డు వద్ద ఈ సైకిళ్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
సైకిల్ వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటుగా.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునే వెసులుబాటు కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని మార్కెట్ యార్డు వద్ద డ్వాక్రా మహిళలకు ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నప్పటి సైకిల్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.
రాష్ట్ర ప్రభుత్వం మన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సబ్సిడీతో ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. సైక్లింగ్ ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను అందరికీ తెలియజేస్తున్నాం. అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో సైకిళ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. సుమారు రూ.35 వేల విలువైన సైకిళ్లను రూ.24 వేలకే అందిస్తున్నారు. ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించుకోవడం ద్వారా మన ఆరోగ్యంతో పాటు డబ్బు కూడా వృధా కాకుండా కాపాడుకునే అవకాశం లభిస్తోంది. మంగినపూడి బీచ్ లో 10 సైకిళ్లు కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. బీచ్ చూడ్డానికి వచ్చిన వారికి సైకిళ్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రత్యేకంగా డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారు హ్యాపీ ఆంధ్రప్రదేశ్ కావాలని ఆశిస్తున్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే హ్యాపీగా ఉంటాం, హ్యాపీగా ఉంటేనే ఆదాయం వస్తది. ఆరోగ్యం పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే. చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు ఎదురవకుండా ఉండాలంటే వ్యాయామాన్ని నిత్య జీవనంలో అలవాటుగా చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.



## ఘనంగా టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె
పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ (బీటెక్ రవి) జన్మదిన వేడుకలను వేంపల్లెలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున యువతతో పాటు స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బీటెక్ రవి జన్మదిన కేకును టిడిపి కూటమి నాయకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జడ్పిటిసి లతా రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజాసేవను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల భావనను పెంపొందిస్తాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, టౌన్ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, రవికుమార్, చంద్రశేఖర్ రెడ్డి, డక్కా రమేష్, జబిబుల్లా, మల్లికార్జున,



బాలకృష్ణ రెడ్డి, యాసిన్, గంగాధర్ రెడ్డి, ఎద్దుల రాము, శ్రీనివాసులు, శివయ్య, బీజేపీ నాయకురాలు సుష్మ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి జిగ్నేష్ సాయికుమార్‌కు తహసీల్దార్ ప్రసాద్ ఆశీస్సులు



ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన కటారి నవీన్ కుమార్–నాగ వసుధ దంపతుల కుమారుడు జిగ్నేష్ సాయికుమార్ అన్నప్రాసన వేడుకలు తోటపల్లిలోని శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ చిన్నారిని ఆశీర్వదించి, అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్య భాగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ వేడుకలో అధికారులు, టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య
ఈనెల 17 18 19 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతర పోస్టర్లను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు రాయచోటి టిడిపి యువజన నాయకుడు మౌర్యా రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని గట్టి పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. 500 మంది పైగా పోలీసులను జాతరకు ఇవ్వాలని డిఎస్పిని కూడా కోరామని అంతేకాకుండా ప్రశాంతంగా జాతర జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గుర్రంకొండ శోభ ముని రమణ కావలి ఆంజనేయులు అర్చకులు రామచంద్రా,రెడ్డి శేఖరు తదితరులు పాల్గొన్నారు.



## దాడులు చేసినోళ్లకు స్టేషన్ బెయిల్, తిట్టినోళ్లకు సెంట్రల్ జైలా ?



- కొత్త రూల్స్ పై మాజీ ఎంపీ ఉండవల్లి విస్మయం

ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం:
రాజమహేంద్రవరం జైల్లో అంబటి రాంబాబును ఇవాళ పరామర్శించానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ" జైల్లో అంబటి ఆరోగ్యంగా ఉన్నారు, ఆయనకు ఈ కేసులో పస ఎంతో ఉందో ఆయనకు తెలుసు. ఈ కేసు వల్ల ఆయనకూ, వైఎస్సార్సీపీకి మేలు జరిగిందనే భావిస్తున్నాను. జోగి రమేశ్ ఇంటిపై పెట్రోల్ బాంబులు విసిరిన వాళ్లకూ, అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన వాళ్లకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేయడం నేను ఎప్పుడూ వినలేదు. చంద్రబాబును తిట్టారని సెంట్రల్ జైల్లో పెట్టడం టూమచ్, ఇలాంటి ఘటన ఇదే తొలిసారి అనుకుంటున్నా. లడ్డూ నెయ్యి వివాదంలో జంతుకొవ్వు, పందికొవ్వు లేదని ఎవరు చెప్పారని చంద్రబాబు మీడియా ప్రతినిధుల్ని అడుగుతున్నారు. సిట్ రిపోర్ట్ 20వ పేజీలో ఏ కొవ్వూ లేదని సీబీఐ చెప్పింది. దాన్ని ప్రభుత్వం తమకు అనుకూలంగా చెప్పుకుంటున్నారు. చంద్రబాబు వంటి వారు లడ్డూ నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని చెప్పడం వింటుంటే వాంతులొచ్చే పరిస్థితి ఉంది. చంద్రబాబు ఆ మాట అన్నిసార్లు అనకూడదు. నిజంగా తప్పు జరిగినా అన్నిసార్లు అనకూడదు. ఇది అవినీతి కాదు హిందూమతం నాశనం చేసే కుట్ర అని చంద్రబాబు విచిత్రమైన మాటలు చెప్తున్నారు. సీఎం స్థాయి వ్యక్తి అలా మాట్లాడకూడదు. చంద్రబాబు బ్యాలెన్స్ తప్పి మాట్లాడుతున్నారు. జగన్ క్రైస్తవుడు కాబట్టి హిందూ వ్యతిరేకి అంటారా? బీజేపీ వాళ్లు కూడా ఇలాంటి మాటలు మాట్లాడటం లేదని" ఉండవల్లి అన్నారు.



## ఘనంగా వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా భూమి తొండూరు:
మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయకస్వామి ఆలయంలో మంగళవారం ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణనాధునికి అర్చకులు తిరితోపు లక్ష్మీనరసయ్య పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అనాధ వృద్ధులకు అన్నదానం- పండ్లు, స్వీట్లు పంపిణీ

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహించారు. మంగళవారం టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి జన్మదినం సందర్భంగా టిడిపి శ్రేణులు వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు బిటెక్ రవి జన్మదిన వేడుకలను అనాధల మధ్య ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా బిటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. ప్రతి టిడిపి కుటుంబ సభ్యునికి బిటెక్ రవి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. బిటెక్ రవి సారధ్యంలో నియోజకవర్గం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ఆయన నిండు నూరేండ్లు సంతోషంగా, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు మహమ్మద్, బాలకృష్ణా రెడ్డి, ఫయాజ్, జబిబుల్లా, షరీఫ్, సురేష్, బాబు, బాల ప్రతాప్, బాబా, వెంకీ, ప్రశాంత్, హేమంత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ అనంతపురం గంగమ్మ ఆలయం హుండీ ఆదాయం 5,28,846 రూపాయలు



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య
అనంతపురం గంగమ్మ ఆలయం హుండీ మంగళవారం దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు.జూన్ 25 నుంచి ఫిబ్రవరి నెల వరకు 5,28,846 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు నిర్వహించారు. వచ్చిన ఆదాయాన్ని ఆదాయాన్ని బ్యాంకులో జమ చేశామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ అధికారి కడప డివిజన్ శివయ్య ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు ఆలయ అర్చకులు రెడ్డి శేఖర్ రామచంద్ర బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం రాదు, గిట్టుబాటు ధరలేదు

**యూరియా కొరత, నకిలీ విత్తనాలు, ఎరువులు**
**ఉచిత పంటల బీమా ఎత్తేసిన కూటమి సర్కార్**
**కనీసం ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేని ప్రభుత్వం**



### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు:
రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాల కారణంగా రైతులు, రైతు కూలీల ఆత్మహత్యలు, మరణాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు. 2024తో పోలిస్తే గతేడాది రాష్ట్రంలో రైతులు, రైతు కూలీల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆయన తెలిపారు. అంతకు ముందు జగన్మోహన్‌రెడ్డి సర్కార్ రైతులకు వ్యవసాయాన్ని పండగలా మారిస్తే.. దానికి భిన్నంగా కూటమి సర్కార్ వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. ఇందుకు నిదర్శనమే పెరుగుతున్న అన్నదాతల బలవన్మరణాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రెస్ మీట్‌లో కాకాణి ఇంకేమన్నారంటే..:

**రికార్డు స్థాయికి రైతు ఆత్మహత్యలు:**
టీడీపీ కూటమి ప్రభుత్వం రైతుల ఆత్మహత్యల్లో రికార్డులు సృష్టిస్తోంది. 2025లో ఏపీలో జరిగిన రైతులు, రైతు కూలీల ఆత్మహత్యలపై పోలీసులు ఓ నివేదిక ఇచ్చారు. 2025లో మొత్తం 2,865 మంది రైతులు, రైతుకూలీలు ఆత్యహత్య చేసుకున్నారు. 2024తో పోలిస్తే దాదాపు 5 శాతం ఆత్మహత్యలు ఎక్కువయ్యాయి. ఇది రైతాంగాన్ని, సమాజాన్ని కలవరపాటుకు గురిచేసే అంశం. ఎందుకంటే అన్నదాతల ఆత్మహత్యల్ని ఎవరూ అంగీకరించరు.
ఈ సమాజం, ప్రజలు కడుపుకు పట్టెడన్నం పెట్టే రైతు చనిపోతున్నాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. పెట్టుబడి సాయం చేయకపోవడం, రైతులకు కనీసం యూరియా అందించలేకపోవడం, నకిలీ ఎరువులు, విత్తనాల బెడద, ఉచిత పంటల బీమా తీసేసి, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా వేదనకు గురిచేసే పరిస్థితుల్లో పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు చనిపోతున్నారు.

**ప్రకటనలే తప్ప చిత్తశుద్ధి కరవు:**
ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పంటల కొనుగోలు కేంద్రాల పేరుతో హడావిడి ప్రకటనలు తప్ప, రైతుల్ని ఆదుకోవాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపించింది. ఏ రోజూ రైతు విధానాల మీద, రైతులు ఎందుకిలా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మీ పోలీసులు ఇచ్చిన నివేదిక మీద సమీక్షించారా?. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా మాకేం ఫర్వాలేదన్నట్లుగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. తద్వారా రైతులపై మీ ఏహ్యాభావం, నిర్లక్ష్యం మరోసారి బయటపెట్టుకుంటున్నారు. రైతులతో పాటు రైతు కూలీలు కూడా వ్యవసాయంపై మక్కువ తగ్గిపోయి, వారి కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**ఆనాడు రైతు పక్షపాతిగా జగన్:**
జగన్మోహన్‌రెడ్డి హయాంలో అన్ని విధాలా రైతుల్ని చేయి పట్టుకుని నడిపించామని గర్వంగా చెప్పుకుంటున్నాం. వ్యవసాయం, రైతు సంక్షేమానికి సంబంధించి జగన్మోహన్‌రెడ్డి ఎన్ని సందర్భాల్లో సమీక్షలు పెట్టారో, రైతుల విషయాలపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నారో చూశాం. అప్పట్లో ఏనాడూ ప్రకటనలకు పరిమితం కాలేదు.
రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డి ఆచరణలో చూపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోతే వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. రైతులు ఎక్కువగా సాగుచేసే పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించారు. రూ.8,845 కోట్లు విద్యుత్ బకాయిలు పెట్టి చంద్రబాబు వెళ్లిపోతే వాటిని చెల్లించి, మళ్లీ వారికి ఉచిత విద్యుత్ పునరుద్ధరించాం.
ఇంకా ఆ 5 ఏళ్లలో వ్యవసాయానికి విద్యుత్ సబ్సిడీ కింద ఏకంగా రూ.43,744 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మరోవైపు రైతుల కోసం వ్యవసాయ విద్యుత్ ఫీడర్ల సామర్థ్యం పెంచడం, విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం, మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ, సూక్ష్మసేద్యం, పండ్ల తోటల అభివృద్ధికి ఇతోధితంగా సాయం చేయడం, అనేక పరికరాలు ఇవ్వడం, చంద్రబాబు వదిలేసిన రూ.384 కోట్ల విత్తన బకాయిలు కూడా చెల్లించాం. అలాగే ఆత్మహత్యలు చేసుకున్న రైతులకుటుంబాలకు చంద్రబాబు ఎగ్గొట్టిన సాయాన్ని ఇవ్వడంతో పాటు, ఆ పరిహారాన్ని రూ.7 లక్షలకు పెంచడం జరిగింది.

**చంద్రబాబుకు వ్యవసాయం అంటేనే గిట్టదు:**
చంద్రబాబుకు వ్యవసాయం అంటే నిర్లక్ష్యం. వ్యవసాయం పట్ల అవగాహన లేదు. వ్యవసాయం మీద సమీక్షలు లేవు. ఈ రాష్ట్రానికి వ్యవసాయ మంత్రి ఉన్నాడో లేడో కూడా ప్రజలకు తెలియదు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకర పరిణామం. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాల్ని ఆదుకోవడంతో పాటు, వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్ని అయినా నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

### ఏలూరు జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో

# మొదటి స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషి చేద్దాము

- రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వివిధ శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి.
- ఏలూరు దగ్గరలో కోకో సీటీ ఏర్పాటుకు తొలి అడుగులు వెయ్యాలి.
- పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లు సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- ప్రగతి లోటుగా ఉన్న శాఖల అధికార్లు పనితీరు మార్చుకోవాలి, లేకపోతే జిల్లాను వదిలివెళ్ళాలి.
- జిల్లా వివిధ శాఖలు అధికారులు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం ...

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై వివిధ శాఖలు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ట్రైనీ ఐపి యస్ జయాశర్మ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పాల్గొన్నారు. శాఖలు వారీగా ప్రగతిని సుదీర్ఘంగా సమీక్షించారు. ఇప్పటివరకు నిధులు ఎన్ని ఖర్చు చేశారు, ఇంకా మిగిలిఉన్న నిధులు ఖర్చు చెయ్యుటకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందింది అందుకు అనుగుణంగా పనులు ఫిబ్రవరి నెల చివరి నాటికి పూర్తి చెయ్యుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చెయ్యుటకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందింది పగడ్బంధీగా అమలు చెయ్యాలని సూచించారు. ఏలూరు జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషిచేద్దామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వివిధ శాఖలు అధికారులు సమన్వయంతో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఏలూరు దగ్గరలో కోకో సీటీ ఏర్పాటుకు తొలి అడుగులు వెయ్యాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూసేకరణకు, తదితర అన్ని చర్యలు



తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లు సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్లో ఉన్న శాఖలు అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రగతి లోటుగా ఉన్న శాఖల అధికార్లు పనితీరు మార్చు కోవాలి, లేకపోతే జిల్లానుండి వేరే జిల్లాలకు వెళ్ళాలని స్పష్టం చేశారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలు చెయ్యాలని సూచించారు. కార్యాలయంలో టపాలు నుండి ఇ- ఫైలింగుకు ప్రతి శాఖ రావాలని, ప్రతిరోజు కనీసం పది ఫైల్స్ ను వెరిఫై చేసి స్కాన్ చేసి అప్లోడ్ చెయ్యాలని అధికారులకు ఆదేశించామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విభాగాలు మధ్య సమన్వయం పెంచుతూ, నిర్ణీత గడువులో లక్ష్యాలను సాధించాలని పనుల్లో నాణ్యతతో పాటు పారదర్శకత పాటించాలని ఆదేశించామని తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులుపై తక్షణ స్పందన ఉండాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వేరే జిల్లాకు వెళ్ళాలని, లేదంటే పంపించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ 8వ స్థానంలో ఉందని, 5వ స్థానంలోకి వచ్చేలా కృషిచేసి, బెల్ట్ షాపులు లేకుండా, యంఆర్పీ రేట్లకే అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. వేసవిలో ఎక్కడ మంచినీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. భూగర్భ జలాలు పెంచేలా సంబంధిత శాఖల అధికారులు రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించాలని ఆ సమావేశానికి హాజరు అవుతానని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపర్డెంట్లు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవములు సందర్భంగా ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 15-2-26 ఆదివారం రోజున జరగబోవు మహా శివరాత్రి ఉత్సవములు సందర్భంగా ఏర్పాట్లపైసమీక్షించుటకుగాను ఉప కమిషనర్ , దేవదాయ శాఖ కాకినాడ. సహాయ కమిషనర్ ,భీమవరం. మరియు డివిజన్ ఇన్స్పెక్టర్ భీమవరం ఆలయమునకు వచ్చి భక్తులకు ఏర్పాటు చేసినటువంటి సౌకర్యములపై చర్చించి ఉన్నారు .భక్తులుకు ఏ విధమైనటు వంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లపై కొన్ని సూచనలు చేసి ఉన్నారు.

### "క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు ఎప్పుడైనా ఎక్కడైనా,

## ఆంధ్రప్రదేశ్ అంతటా" వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు ఎప్పుడైనా ఎక్కడైనా, ఆంధ్రప్రదేశ్ అంతటా " వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ క్యాబ్ బుకింగు తరహాలో డ్రోన్ సేవలు మరో వినూత్న పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. క్యాబ్ బుకింగ్ విధానంలోనే డ్రోన్ సేవలను కూడా సులభంగా బుక్కు చేసుకునే అవకాశం కల్పించడం ద్వారా వ్యవసాయం, వైద్యం, విపత్తు నిర్వహణ, భద్రత, సర్వేలు తదితర



రంగాల్లో విస్తృతంగా ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. డ్రోన్ సేవలు అవసరమైనప్పుడు, అవసరమైన ప్రాంతానికి వెంటనే అందుబాటులోకి వచ్చేలా రూపొందించబడిన ఈ వ్యవస్థ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధికి కూడా ఇది దోహద పడుతుందని అన్నారు. రైతులు, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ట్రైనీ ఐపియస్ జయాశర్మ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకటరావు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంటూరు పేరుతో కాకుండా మండల మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని పరిహారం ఇవ్వాలి

### ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి

ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు చేయాలని చట్టసభలో ప్రశ్నిస్తాను అని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి అన్నారు. మంగళవారం నాడు మండలంలోని విద్యాసంస్థలను పర్యటించి 2024 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసి శాసనసభకు పంపించినందుకు గాను ఉపాధ్యాయులు అధ్యాపకుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేయాలని ఉద్దేశంతో కృతజ్ఞత పర్యటన పేరుతో మండలంలో తిరిగి పలు సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధం లారీ యూనియన్ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయడంలో లోటు జరుగుతుందని కాంటూర్



తో సంబంధం లేకుండా మండలం మొత్తాన్ని యూనిట్గా తీసుకొని 2023 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని తరలించేనాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో పక్క ముంపు పేరుతో మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు కేటాయింపు చేయకుండా అభివృద్ధి చేయకుండా పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు .మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిద్రించడానికి కానీ మరుగుదొడ్డు కానీ స్నానం చేయడానికి కానీ సరిపడా వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. కొన్ని పాఠశాలలో త్రాగడానికి మంచినీళ్లు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు వీటిపైన శాసనసభలో ప్రశ్నిస్తాను అని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికుల శ్రమ దోపిడీకి పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడతాయి కానీ కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందని మండిపడ్డారు. నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వం మెడల వంచాలని ఈ సమ్మెకు పిడిఎఫ్ గా మద్దతు తెలియజేస్తున్నాము అని అన్నారు .ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్నం సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి బాలకృష్ణ కెవిపిఎస్ నాయకులు కోట మోహన్ రావు లారీ యూనియన్ కార్యదర్శి వలీ పాషా, గిరిజన సంఘం మండల కార్యదర్శి లక్ష్మయ్య లారీ యూనియన్ సిఐటియు నాయకులు రమేష్ నాగరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దౌర్జన్యం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

### కాకినాడ జిల్లా దళిత సిపిఎంఎల్ మహిళా సంఘం కార్యదర్శి గండేటి నాగమణి డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

పోలీసులుకుఫిర్యాదు చేసి 48 గంటలు అయినప్పటికీ ముద్దాయిలను తీసుకురాలేదు అని మనస్థాపానికి గురై పడిపోయి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా దొమ్మేటి లక్ష్మి బొండాడ పార్వతిలు తిరుమలి దళిత మహిళలను కులం పేరుతో తిట్టి కోట్టి హైకోర్టు ఆర్డర్ లో ఉన్న పొలం భూమిలో బోరు సబ్మెర్బుల్ మోటర్ సామాన్లను దౌర్జన్యంగా తీసుకు పోయిన వాగు గుణేశ్వరరావు ప్రోత్సాహంతో వరుపుల వీరబాబు వారి కుమారులు ఇద్దర్నీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిఅరెస్ట్ చేయాలని మంగళవారం ఉదయం 11 గంటలకు, ఏలేశ్వరం తహశీల్దార్ మండల్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా గండేటీ నాగమణి మాట్లాడుతూ ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామంలో దళితులకు భూదాన బోర్డు వారు ఇచ్చిన సర్వే నెంబర్ 80/1బి80/2-80/3-80/4-80/4-మరియు 79./1 లో సుమారు 11 ఎకరాలు కి పట్టాలు ఇచ్చిన భూమిలో ఏపీ హైకోర్టు ఆర్డర్ ఉండగా దౌర్జన్యముగా దళిత మహిళలను దొమ్మేటి లక్ష్మీ బొండాడ పార్వతి వగైరాలు పొలం లో పనిచేస్తున్న వారిపై దౌర్జన్యముగా వరుపుల వీరబాబు వారి కుమారులు వరుపుల సత్తిబాబు. వరుపుల రాజా భూస్వామి వాగు గుణేశ్వరరావు ప్రోత్సాహంతో బోరు సామాన్లు గతం లో 40 వేల రూపాయలు పైపులను నష్టపరిచి మళ్లీ ఫిబ్రవరి 8వ తేది సాయంత్రం చీకటి పడే సమయంలో తిరుమలి పొలంలో కి వచ్చి బోరు పైపులు ఇప్పి సబ్మెర్పుల్ మోటారు పట్టుకు పోయి అక్కడ పొలంలో ఉన్న దోమ్మేటి లక్ష్మిని బొండాడ పార్వతి వగైరాల పై కలబడి కొట్టుటకు ప్రయత్నించి కులం పేరుతో దుర్భాషలాడుతూ మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ కొట్టబోయారు. ఇది జరిగిన సంఘటనకు అచ్చుట మన్నేపల్లి శరన్ చిత్త తాతాజీ.అనే వ్యక్తులు సాక్ష్యం కూడా ఉన్నారు. వీరు గతంలో తిరుమలి గ్రామంలో ఎస్సీ కులస్తులను తిట్టి కొట్టిన కేసులు సంఘటనలో ఉన్న వారే ప్రత్తిపాడు ఎమ్మెల్యే అండమాకు ఉంది.ఇది అలవాటే ఎవరేం చేస్తారు మాల.....అంటూ దౌర్జన్యంగా హైకోర్టు ఆర్డర్ ఉన్న పొలంలో బోరు సామాన్లు ఇప్పి సబ్మెర్బుల్. మోటరు..దౌర్జన్యం చేసి పట్టుకుపోయిన. వరుపుల వీరబాబు. తండ్రి రాజులు. వరుపుల సత్తిబాబు తండ్రి వీరబాబు వరుపుల రాజా తండ్రి వీరబాబు మరియు ప్రోత్సహించిన వాగు గుణేశ్వరరావు ల పై చట్ట రిచా కులం పేరుతో తిట్టినందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసు పెట్టి 48 గంటలు అయినప్పటికీ పోలీసులు స్టేషన్కు తీసుకురాలేనందుకు మనస్థాపానికి గురై క్రింద పడిపోయి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొండాడి పార్వతి. దుమ్మేటి లక్ష్మ. నిరసనగా ఫిబ్రవరి 10 తేది ఉదయం 11 గంటలకు ఏలేశ్వరం మండల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేసారు. ధర్నా అనంతరం తాసిల్దార్ కుసరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ దళిత మహిళా సంఘం కాకినాడ జిల్లానాయకురాలు గండేటి నాగమణి గిరిజన సంఘం నాయకులు సోమల కుశల నాగులపల్లి అర్జునుడు దళిత సంగం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఎన్ డి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఏలేశ్వరంపట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమాండంట్ వి వి ఎన్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో విజయవాడ10 వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ పర్యవేక్షణలో ఏలేరు నదీ అప్పన్న వంతెన వద్ద మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది వరదలు, వచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటర్ రెక్యూ, నీటిలో మునిగే వారిని ఎలా రక్షించాలి అనే వాటిపై, అవగాహన కల్పించారు.నీటిలో మునగ కుండ ఇంప్రూవైజ్డ్ డివైసెస్ ఎలా చేసుకోవాలి. తర్వాత సిపిఆర్ ఎలా అమలు చెయ్యాలి అనే వాటిపై విపులంగా వివరించారు.విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ,ఇన్స్పెక్టర్ సుశాంత్ కుమార్ బెహరా,బృందం తాసిల్దార్ కుశరాజు, మండల మత్స్య శాఖ అధికారి రాజేంద్ర,ఆర్ ఐ పొన్నాలు, వి ఆర్ ఓ కిషోర్, ఆరోగ్య సిబ్బంది, పలువురు మత్స్యకార సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అనేక సమస్యలతో సర్వసభ్య సమావేశం

- ప్రజల సమస్యలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్న ఎంపీడీవో
- అధికారుల పనితీరుపై నిలదీసిన ఎంపీడీవో
- హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటాము
- రెవెన్యూ పనితీరుపై నిలదీసిన ప్రజాప్రతినిధులు
- పూర్తి సమాచారం లేకుండా హాజరైన క్రింది సాయి సిబ్బంది

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహించాల్సి ఉండగా సరిగ్గా కోరం అవకపోవడంతో ఆలస్యంగా మధ్యాహ్నం 12 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఎంపీపీ పాయం రంగమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో సంబంధిత శాఖాపరమైన అధికారులను వారికి బదులుగా వారి క్రింది సిబ్బందిని సమావేశానికి పంపించటం కొసమెరుపు గత సర్వసభ్య సమావేశంలో క్రింది సిబ్బంది ఎవరు హాజరుకాకుండా అధికారులు హాజరుకావాలని తీర్మానం చేసినట్టు కూడా సమాచారం, అయినా కూడా మరల అదే విధంగా నడిచింది అలాగే అన్ని శాఖల పనితీరుల కన్నా రెవెన్యూ పని శాఖ చాలా విచిత్రంగా ఉంది కొండలపైన నివసిస్తున్న ఆదివాసి కొండారెడ్డి కుటుంబాలను బందారి గూడెంలో వారి నివాస గృహాలను ఏర్పాటు చేసి వారి సాగుకై భూమిని కేటాయించడం జరిగింది,ఆ భూమి ఉమ్మడిగా 40 కుటుంబాలకు కేటాయించడంతో వారు సాగు చేర్చుకొనుటకు కొంత ఇబ్బంది కురువవుతున్నారని వారందరికీ ఎవరి కీ వారు పట్టారు చేయాలని అలాగే అటవీ భూ పట్టా పాస్ బోడుభూమి పట్టాలు పుస్తకాలను ఇవ్వాలని అలాగే చౌక దుకాణాల పనితీరుపై కూడా ప్రజాప్రతినిధులు సమస్యలను లేవనెత్తడం జరిగింది అందులో కొంతమంది వృద్ధులకు ఇంటికి తీసుకువెళ్లి ఇవ్వాల్సిన బియ్యం నిత్యవసర సరుకులు ఇవ్వకుండా వారిని వచ్చి తీసుకోమనడం 15 రోజులు నిత్యవసర సరుకులు అందించాల్సిన వారు ఆన్లైన్ పనిచేయటం లేదు ఉదయం సాయంత్రం రా అని తిప్పిస్తున్నారని కొంతమంది కొన్ని సరుకులు ఇస్తున్నారు కొన్ని సరుకులు ఇవ్వడం లేదని రెవెన్యూ శాఖ సిబ్బందికి తెలియచేయడం జరిగింది వారిపై అధికారులకు ఫిర్యాదు చేసి చర్య తీసుకుంటామని వారు తెలియజేశారు అలాగే విద్యుత్ శాఖ పనితీరుపై కూడా నిలదీయడం జరిగింది అలాగే వ్యవసాయ పని తీరును కూడా వాళ్ళు ప్రశ్నించడం జరిగింది పోలవరం కి సంబంధించి కొన్ని గ్రామాలు ముంపుకు గురవుతున్న వాటికి సంబంధించిన సమాచారం సరిగ్గా ఇవ్వలేదని రానున్న రోజుల్లో రేడార్ సర్వే కి సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని కూడా ముంపులోకి తీసుకోవాలని ప్రతి ఒక్క పోలవరం నిర్వాసితుల ఇంకి న్యాయం జరిగే విధంగా చూడాలని పోలవరం శాఖ నుండి వచ్చిన అధికారికి తెలియజేశారు దీనిపై తీర్మానాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రజల ప్రతినిధులు కోరడం జరిగింది.

అలాగే ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగ్గా లేదని కాకినాడ నుండి భద్రాచలం తిరుగుతున్న రాత్రిపూట బస్సులను




పునర్దించాలని అలాగే ఇక్కడి నుండి అమరావతికి పుణ్యక్షేత్రాలకు బస్సులు తిరిగే విధంగా కూడా ఏర్పాటు చేయాలని దీనిపై కూడా తీర్మానం చేయాలని ప్రజాప్రతినిధులు కోరడం జరిగింది వెలుగు కార్యాలయంలో సమస్యలపై ఒక ప్రజాప్రతిని వెళ్లి సమస్య తెలియజేసిన దాన్ని సరి చేయకుండా పలుమార్లు తెప్పించుకోవడం జరిగింది. దానికి సంబంధించి ఒక ప్రజా ప్రతినిధిని ఇలా తిప్పించుకున్నారు మరి సామాన్య మహిళా పరిస్థితి ఏమిటి అని వెలుగు సిబ్బంది పనితీరుపై ప్రజాప్రతినిధులు గళం విప్పారు గిరిజన సంక్షేక సంక్షేమ శాఖ(ట్రైబల్ వెల్ఫేర్) సంబంధించి ఏ సమావేశానికి మండల స్థాయి అధికారి హాజరు కాకపోవటం క్రింది సిబ్బందిని పంపించి మామ అనిపించడం ఎక్కడైనా పనులు పర్యవేక్షించడం ఏమైనా ఇష్టమేషన్ వేయాలి అంటే కింద సిబ్బందిని పంపించడం ప్రజాప్రతినిధులు సమావేశానికి వచ్చిన సంబంధిత అధికారిని నిలదీయడం జరిగింది అక్కడికి వచ్చిన అధికారి వారు మాట్లాడే తీరును చూసి ఎంపీడీవో సర్వసభ్య సమావేశంలో హాస్యాలు పనిచేయవు మీ అధికారిని మేము ఐటీడీఏ పీవో ఆదేశాల అనుసారం సమావేశానికి రమ్మని ప్రత్యేకించి ఫోన్ చేసినా సరే రాకపోవడానికి గల కారణాలు ఏంటో తెలియజేయాలని మీపై అధికారులకు మీ సంబంధిత అధికారిపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని కొన్ని శాఖలకు సంబంధించి అధికారులు హాజరు కాకపోవడాన్ని ఎంపీడీవో వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుజ్జ విజయబాబు డిప్యూటీ ఎంపీడీవోస్ ఎంపీటీసీలు సర్పంచులు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

ప్రజాభూమి ప్రతినిధి – ప్రత్తిపాడు



ప్రత్తిపాడులో 143 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సోమవారం తెలిపింది. ఈ ఆలయానికి వెళ్లేందుకు సరైన దారి మార్గం కూడా ఇప్పటి వరకు లేదని ఆ కమిటీ ఆవేదన వ్యక్తం చేస్తుంది. కనుమరుగైన ఈ పురాతన దేవాలయాన్ని బిజెపి నాయకులు రాజా వత్సవాయి కింగ్ బాబు రాజు,సింగిలిదేవి సత్తిరాజు,కార్మిక నాయకులు పత్రి రమణ,కాంగ్రెస్ నాయకులు ధరణాలకోట శ్రీను,రిటైర్డ్ ఎంఈవో ముక్కు సుబ్రహ్మణ్యం,డాక్టర్ బేతా ఈశ్వరరావు వారి సొంత నిధులతో ఆలయ జీర్ణోద్ధరణకు నడుం బిగించారు. ఈ మహా శివరాత్రి ఏర్పాట్లు తాము చేస్తున్నట్లు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని తమను కోరినట్లు అభివృద్ధి కమిటీ సభ్యులు చెప్పారు. ఈ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం మన జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ రమా వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కంటే ముందుగా స్వయంభూగా 143 ఏళ్ల క్రిందటే వెలసినట్లు అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారం తో శ్రీ వాణి ట్రస్ట్ నిధులతో త్వరలోనే ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టనట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## జనసేన ముసుగులో పేదల ఇల్లు, దేవాలయాలు, కూల్చేందుకు కుట్ర

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

జనసేన పార్టీ ముసుగులో కొందరు వ్యక్తులు ఏపీ రాష్ట్రంలో పేద ప్రజలు, హిందూ సామాజిక వర్గం, ఇతర సమాజక వర్గంల మధ్య అలజడి, అల్లర్లు సృష్టించ డానికి కొందరు వ్యక్తులు కుట్రకు తెర తీసినట్లు తెలుస్తోంది. కొందరు వ్యక్తులు జనసేన పార్టీకి చెందిన వారము అని చెప్పుకుంటూ సమాచార హక్కు చట్టంను, సుప్రీంకోర్టు చట్టాలను అడ్డంగా పెట్టుకుని పేద ప్రజల్ని టార్గెట్ గా చేసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏపీ రాష్ట్రంలో ధనవంతులు పట్టణాల్లోనూ, గ్రామాల్లోను సొంత స్థలాల్లో సొంత ఇల్లు కట్టుకుని జీవిస్తుంటారు. అదే సొంత స్థలం కొనుక్కునే ఆర్థిక స్తోమత లేని అతిపేద వర్గానికి చెందిన అన్ని సామాజిక వర్గాల ప్రజలు లక్షలాదిమంది ప్రజలు ప్రస్తుతం ఏపీ రాష్ట్రంలో శతాబ్దాలు, దశాబ్దాల తరబడి నుంచి ప్రభుత్వానికి చెందిన ట్యాంకు పోరంబోకు చెరువులు గట్లు మీద గృహాలు నిర్వహించుకుని జీవనం సాగిస్తున్నారు. వీరిలో పలుకుబడి కల్గిన వారు పట్టాలు తెచ్చుకోగా కొందరికి లేవు. పట్టాలు తెచ్చు కోలేని ఇలాంటి పేద ప్రజలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని సుప్రీంకోర్టు చట్టాలు, సమాచారం చట్టం అడ్డం పెట్టుకుని జనసేన పార్టీకి చెందిన వ్యక్తులుము అని చెప్పుకొని పట్టణ, పంచాయతీలలో పేద ప్రజల ఇల్లు తొలగించాలని అధికారులును డిమాండ్ చేస్తున్నట్లు విమర్శలు



వెళ్ళు వెత్తుతున్నాయి. ఈ చట్టాలను అమలు చేయలేని అధికారులను వారి గతం లో స్కాములు బయట పెడతామని చెప్పి బెదిరించి వారిని ముప్పు తిప్పలు పెట్టడంతో వారంతా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడానికి చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకడం లేదు. దీంతో పేద ప్రజలలో అశాంతి, అలజడి రేగుతోంది. దీన్నికి న్యాయం చేయాలని కోరుతున్న ప్రజా ప్రతినిధులను కూడా అధికారులు లెక్కచేయడంలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. పైగా కబ్జాలకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించడంతో వారు కూడా పేద ప్రజలకు ఏమి సహాయం చేయలేని దుస్థితి నెలకొందని తెలుస్తోంది. దీన్ని బట్టే తెలుస్కోవచ్చు పరిస్థితి ఎంత దారుణంగా ఉందో. అదేవిధంగా ఇదే చట్టాలను అడ్డం పెట్టుకొని పేదల ఇల్లే కాకుండా, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తొలగించాలనికి తద్వారా ప్రజల్లో అల్లర్లు, అలజడులు సృష్టించడానికి కూడా కార్యాచరణ రూపొందించుకుంటున్న ట్లు సమాచారం.

**ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విశ్వ ప్రయత్నం:** ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూము లపై నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి సులభంగా క్రమబద్ధీకరణ కలెక్టర్లచే చేస్తున్నా రు. దీంతో కూటమి ప్రభుత్వా నికి పేద ప్రజ లలో మంచి పేరు వస్తోంది. ఈ తరుణంలో ప్రభుత్వానికి ఈ విధంగా చెడ్డ పేరు రావడా నికి జీర్ణిం చుకోలేని కొందరు వ్యక్తులు జనసేన పేరు చెప్పుకొని, సుప్రీంకోర్టు, సమాచార హక్కుచట్టం ఆయుధాలుగా చేసుకొని ప్రభుత్వ భూములు, ట్యాంక్ పోరంబోకు భూము లు పై నివసిస్తున్న వారిని ఖాళీ చేయించాలని ముప్పు తెప్పులు పెట్టి అధికారులను, పేద ప్రజలను వేధిస్తున్నారు. ఇలా చేయని అధికారులును వారు గతంలో చేసిన స్కాము లు బయటపెట్టి సస్పెండ్ చేయించడమే కాకుండా ఉద్యోగం ఊడిపోయేలా చేస్తామని భయపెడుతున్నట్లు సమాచారం. తద్వారా ప్రభుత్వాన్ని అస్థిర పర్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం లో చీలిక తెచ్చే టందుకు ఇదో ప్రయత్నం అని ప్రచారం.

**సీఎం, డిప్యూటీ సీఎం తక్షణమే ఆదుకోవాలి:** ఒకవైపు పేద ప్రజలలో అలజడి, అశాంతి, అల్లర్లు సృష్టించడానికి, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి సుప్రీంకోర్టు, సమాచార చట్టం అడ్డం పెట్టుకుని కొందరు వ్యక్తులు జనసేన పార్టీ ముసుగులో చేస్తున్న ఈ దందాను తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అడ్డుకొని చర్యలు తీసుకుని పేద ప్రజలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను పేద ప్రజలు కోరుతున్నారు.

**2026 నుంచి చట్టాలు అమలు చేయాలి:** ప్రభుత్వ భూములు, ట్యాంకు పోరంబోకు భూములు గట్లపై లపై నివసిస్తున్న వారికి, ఆయా పేదల కుటుంబాలకు రక్షణ కల్పించి, శాశ్వత ధృవ పత్రాలు అందజేయాలని కోరుతున్నారు. కొందరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేటందుకు వీరు నివాసాలను తొలగించాలని కొందరు స్వార్ధపరుల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కోరుతున్నారు. స్థలం స్వభావం కాకుండా ప్రభుత్వానికి గాని, ప్రజలకు గాని అభ్యంతరం లేని అన్ని నివాసాలను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంలో కొందరు స్వార్ధపరులు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు చట్టం 2026 నుంచి ఆక్రమణలు చేసే వారికి మాత్రమే వర్తింపజేసేలాగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి, అమలు దిశగా చర్యలుతీసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు.

## ఆపదలో అభయహస్తం.. పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు క్యాంపు కార్యాలయంలో రూ. 25.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీల పంపిణీ
- నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు 607 మందికి రూ. 4.56 కోట్ల లబ్ధి చేకూర్చామని వెల్లడి
- ఆరోగ్యాంధ్రప్రదేశే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ అడుగులు వేస్తోందని, పేదవాడికి వైద్యం భారం కాకూడదన్నదే తమ సంకల్పమన్న మంత్రి దుర్గేష్
- సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి దుర్గేష్ లకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత లబ్ధిదారులు

ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు

"వైద్యం పేదవాడికి భారం కాకూడదనేదే కూటమి ప్రభుత్వ సంకల్పం" అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 16 మంది బాధితులకు రూ. 25,16,162 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మరియు ఎల్ వోసీ పత్రాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. మొత్తం 16 మంది బాధితులలో 13 మందికి రూ. 20,61,588 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, మరో ముగ్గురికి రూ. 4,54,574 విలువైన ఎల్ వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్, ఎల్ వోసీ మరియు ప్రత్యేక ఆర్థిక సాయం కింద మొత్తం 607 మందికి రూ. 4,56,41,986 లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సీఎం చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో తోడుండే నిజమైన బంధువు ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ఇది పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజలందరికీ ప్రభుత్వం తోడుగా ఉంటుందని, వైద్య ఖర్చుల గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని ఆయన భరోసా ఇచ్చారు. తమకు కష్టకాలంలో అండగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్‌కు మరియు కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## విపక్షాల డైవర్షన్ పాలిటిక్స్ సాగవు

- అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు: మంత్రి కందుల దుర్గేష్
- ఓదార్పు యాత్రల పేరిట బీభత్సం సృష్టించడం సరికాదని ఆగ్రహం
- స్కూల్ బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు -- విద్యాసంస్థల మూసివేతకు వెనుకాడమని హెచ్చరిక
- అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర అభివృద్ధికి సరికొత్త చట్టాలు రూపొందిస్తామన్న మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి – నిడదవోలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధిని, ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక విపక్ష నేతలు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ మండిపడ్డారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించిందని, ప్రభుత్వంపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. అయితే, ఈ మంచి పేరును సహించలేని వైకాపా నేతలు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష



హోదా లేకపోయినా అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, ఓదార్పు యాత్రల పేరుతో అశాంతిని సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పరామర్శలకు వెళ్లేవారు బలప్రదర్శనలు చేయాల్సిన అవసరం ఏముందని, ఆ యాత్రల వల్లే సామాన్య ప్రజలు ఇబ్బంది పడటమే కాకుండా కొందరు ప్రాణాలు కోల్పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ప్రభుత్వానికి సహకరించాలని, నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని వైకా పాకు సూచించారు. రేపటి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలపై మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. "నెల రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అవసరమైన కీలక చట్టాలను కూటమి ప్రభుత్వం రూపొందిస్తుందని" తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూనే అసెంబ్లీ సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటానని, నిడదవోలు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, రాబోయే గోదావరి పుష్కరాల నాటికి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు సమీకరిస్తున్నామని వెల్లడించారు.

**విద్యాసంస్థలకు మంత్రి దుర్గేష్ స్ట్రాంగ్ వార్నింగ్**

విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి దుర్గేష్ పాఠశాల, కళాశాల యాజమాన్యాలను హెచ్చరించారు. స్కూల్, కళాశాల బస్సుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సదరు విద్యాసంస్థలను మూసివేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే సివిల్ చర్యలతో పాటు కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

## తిరుమలలో ఏ గొడవ జరగలేదు : పోలీసు వారి వివరణ



ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం తహసిల్దార్ ఆఫీస్ వద్ద తిరుమాలి గ్రామానికి చెందిన మహిళలు చేసినటువంటి మంగళవారం ధర్నాపై పోలీసు వారి వివరణ. ఈ పిర్యాదులో ఫిర్యాదుదారులు అయినటువంటి దొమ్మేటి లక్ష్మి, బొండాడ పార్వతీ అనే వారిని సరిహద్దు రైతు అయిన వరుపుల వీరబాబు బోరు సామాన్ల, సబ్ మెర్సిబుల్ మోటార్ ను దౌర్జన్యంగా ఎత్తుకుపోయి సదరు మహిళలను కులం పేరుతో దూషించినట్లు వచ్చిన సమాచారం పై ఏలేశ్వరం పోలీస్ వారు విచారణ చేసినారు. సదరు విచారణ అనంతరం పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా వున్నాయి. తిరుమాలి గ్రామానికి చెందిన వరుపుల రాజు అనే వ్యక్తి సర్వే నెంబర్ 79/1 లో ఉన్న భూమిని చాలా కాలం నుంచి సాగుచేసినారు, వారికి 1996 వ సంవత్సరంలో ప్రభుత్వం వారు పట్టా మంజూరు చేశారు, అనంతరం వరుపుల రాజులు భార్య పేరున పట్టాదార్ పాసు పుస్తకం కూడా మంజూరుయినది. సదరు భూమిని వరుపుల రాజులు అనంతరం అతని కొడుకు వీరబాబు సాగు చేసుకుంటున్నారు. అయితే అదే భూమి సరిహద్దులో భూ దాన పథకం పేరుతో కొందరు వ్యక్తులు సుమారు రెండు సంవత్సరాల నుండి పట్టాలు తెచ్చుకొని సాగుబడి చేస్తున్నారు. అయితే సదరు పట్టాలు పొందన వారు సరిహద్దు రైతు అయిన వరుపుల వీరబాబు ను ఇబ్బంది పెట్టడం వల్ల వీరబాబు గౌరవ సివిల్ కోర్ట్, ప్రతిపాడు వారి వద్ద నుండి ఇంజెక్షన్ ఆర్డర్ పొందినారు. ఫిబ్రవరి 8 వ తేదీన వీరబాబు తను బిల్లు చెల్లిస్తున్న, తన భూమిలో గల సబ్ మెర్సిబుల్ మోటార్ను తీసుకొని వెల్లినాడు. ఆ సందర్భం లో మా పోలీసుల విచారణ ప్రకారం అక్కడ ఏవిధమైన గొడవలు జరగలేదు. కానీ సదరు వీరబాబు గౌరవ కోర్ట్ వారి నుండి అనుమతి తెచ్చుకొన్నదనే కోపంతో సిపిఐ నాయకుడు గణేశ్వరరావు ఆదేశాలు ప్రకారం ఇద్దరు మహిళలు తప్పుడు ఆరోపణలుతో కూడిన పిటిషన్ దాకలుచేశారు. ఈ రోజు ఉదయం స్థానిక తహసీల్దర్ ని కలిచి పిర్యాదు చేశారు. ఈ విషయం గురించి ఇంకా లోతైన విచారణ చేసి బాద్యులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాము.

## రెడ్డి అప్పలనాయుడుని సత్కరించిన దక్షిణపు వీధి జాతర కమిటీ



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపు వీధి జాతర మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేసిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జన సేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడుని మంగళవారం జనసేన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, చిరు సత్కారం చేసి, జ్ఞాపికను అందించి వారికి కృతజ్ఞతలు తెలియజేసిన దక్షిణపు వీధి జాతర కమిటీ సభ్యులు.

## వైసీపీ నేతల ఇళ్లపై దాడులను తీవ్రంగా ఖండించిన చిర్ల జగ్గిరెడ్డి

**జోగి రమేష్ కుటుంబానికి పరామర్శ, అంబటి రాంబాబు ఇంటిపై దాడి శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనం**

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

మాజీ మంత్రులు జోగి రమేష్, అంబటి రాంబాబు గార్ల నివాసాలపై జరిగిన దాడి ఘటనలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇటీవల జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడి నేపథ్యంలో, కొత్తపేట నియోజకవర్గ వైసీపీ నాయకులతో కలిసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని, రాజకీయ భేదాల పేరుతో దాడులు చేయడం



దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, వైసీపీ నేతలు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. అదే విధంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంపై జరిగిన దాడిని కూడా ఆయన తీవ్రంగా ఖండిస్తూ, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి, పోలీస్ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలపై దాడులు ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంలో జాప్యంపై పోలీసుస్టేషన్లో పిర్యాదు



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

కాజులూరు మండలం అయితపూడి– తిప్పరాజు పాలెం వెళ్లే రహదారి నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై ఆయా గ్రామాల సర్పంచులు పెద్దిరెడ్డి చంద్రరావు,యాళ్ళ మాణిక్యాంబ ఆంజనేయ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో మంగళవారం గొల్లపాలెం పోలిస్టేషన్‌లో కూటమి పార్టీకి చెందిన పలువురు కలిసి పిర్యాదు చేశారు. అయితపూడి నుండి తిప్పరాజుపాలెం మీదగా నంది బొమ్మవరకూ ఉన్న రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఆ రహదారి పనులు ఖాతా జూన్ నెలలో అట్టహాసంగా ప్రారంభించారు. అయితే జూన్ నెలలో ప్రారంభించిన రహదారి ఒక లెయిర్ మెటల్ వేసి వదిలి వేయడంతో రహదారి పోడవునా రాళ్ళు పైకి లేచి రహదారి అస్తవ్యస్తంగా తయారై ప్రయాణికులకు నిత్యం ఇబ్బందులు ఎదురౌతున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు ఈ రోడ్డులో ప్రయానిస్తున్నద్విచక్ర వాహనాదారులు క్రింద పడి గాయాల పాలవుతున్నారని సదరు విషయం పై అధికారులకు ఫోన్ చేసిన స్పందన లేదని స్పష్టం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ సైతం ఎన్ని సార్లు ఫోన్లు చేసినా ఫోన్ లిఫ్ట్ చెయ్యకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పిర్యాదు చెసినట్లు పేర్కొన్నారు. ఆలాగే రహదారిలో ప్రయాణం చేస్తూ ప్రమాదానికి గురైన క్షతగాత్రుల పేర్లను సైతం పిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పుటి కొంతైనా సంబంధిత అదికారులు స్పందించి ఈరహదారి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు. మాజీ ఎంపిటిసి పెద్దిరెడ్డి శ్రీనివాస్,అనాల సత్యన్నారాయణ,జక్కే శ్రీనివాసు,మాజి సర్పంచ్ రాయపురెడ్డి రామకృష్ణ ,పెద్దిరెడ్డి గంగరాజు,చౌదాళ్ళ రాజు,మెగులూరి శ్రీనిబాబు, దాసరి సతీష్,పాలిక శ్రీనిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియుల రామాలయం పరిశీలించిన... అన్నవరం దేవస్థాన టెక్నికల్ ఇంజనీరింగ్ సిబ్బంది



ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో మంచినీళ్ల చెరువు వద్ద ఉన్న అగ్నికుల క్షత్రియుల రామాలయం శిథిలావస్థకు చేరడంతో నూతన రామాలయం నిర్మాణమునకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ఆదేశాలతో అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం టెక్నికల్ ఇంజనీరింగ్ సిబ్బంది రామాలయాన్ని నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్, ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటీ ఈశ్వరుడు, పేంటకోట సత్తిబాబు పాల్గొన్నారు.